


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 25-02-2020 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 145 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# నమో ఆదర్శనీయుడు

- భారత్, అమెరికా నమ్మదగ్గ స్నేహితులు
- భవిష్యత్‌లో ఆర్థిక ప్రబల శక్తిగా భారత్
- ఓ చాయ్ వాలా ప్రధానిగా ఎదగడం వారి కృషికి నిదర్శనం
- క్రికెట్ దిగ్గజాలు సచిన్, కోహ్లీ భారత్‌వారే కావడం గర్వకారణం
- భారతీయులు ఏదైనా సాధించగలరు
- ప్రధానిపై ట్రంప్ ప్రశంసల వర్షం

అహ్మదాబాద్ : ప్రపంచంలోనే అతిపెద్ద స్టేడియం మొతెరా వేదికగా సాగిన నమస్తే ట్రంప్ కార్యక్రమంలో అగ్రదేశాధినేత డొనాల్డ్ ట్రంప్ ఆద్యంతం ప్రధాని నరేంద్ర మోదీని ప్రశంసలతో ముంచెత్తుతూ ప్రసంగం కొనసాగించారు. నమస్తే అంటూ ప్రసంగాన్ని ప్రారంభించిన ట్రంప్ దేశం కోసం మోదీ రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని ప్రస్తుతించారు. భారత్- అమెరికాలు 3 బిలియన్ డాలర్ల రక్షణ ఒప్పందంపై సంతకాలు చేస్తాయని ప్రకటించారు. మోదీ తనకు గొప్ప స్నేహితుడని అంటూ అమెరికా భారత్‌ను అభిమానిస్తుందని అన్నారు. ట్రంప్ ఇంకా ఏమన్నారంటే... భారత్, అమెరికా ఎప్పటికీ నమ్మదగ్గ స్నేహితులు.. లక్ష మందికి పైగా ఇక్కడికి రావడం ముదావహం. భారత్ ఆతిథ్యాన్ని ఎన్నటికీ మరిచిపోలేం.. ఈ పర్యటన మా హృదయాల్లో ఎప్పటికీ నిలిచిఉంటుంది. ఓ ఛాయ్ వాలా స్థాయి నుంచి మోదీ ప్రధానిగా ఎదిగిన తీరు అద్భుతం.. ఇంతటి విశాల దేశాన్ని మోదీ అద్భుతంగా నడిపిస్తున్నారు. అత్యంత విజయ తరువాయి 2లో..



# పిల్లలకిచ్చే ఆస్తి చదువే..

- జగనన్న వసతి దీవెనతో చదువుల విప్లవం
- నిరుపేదల జీవితాలలో మార్పు రావాలి
- జగనన్న వసతి దీవెన పథకాన్ని ప్రారంభించిన సీఎం జగన్



విజయనగరం : దేశంలోనే కనీవినీ ఎరుగని రీతిలో చదువుల విప్లవం ప్రారంభించామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం విజయనగరంలో జగనన్న వసతి దీవెన పథకాన్ని ఆయన ప్రారంభించారు. వసతి దీవెన సాయాన్ని విద్యార్థుల ఖాతాలకు ఆన్‌లైన్ ద్వారా జమ చేశారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లైనా పేదల బతుకు మారలేదని.. నిరుపేదల జీవితాలలో మార్పులు రావాలని ఆకాక్షించారు. పేదల బతుకులు మారాలంటే వారి కుటుంబాలలో ఎవరో ఒకరు ఇంజనీర్, డాక్టర్, ఐఏఎస్ అవ్వాలన్నారు. ఇంటర్ తర్వాత కళాశాలలో చేరేవారి సంఖ్య రష్యాలో 81 శాతం, బ్రెజిల్, చైన్ దేశాలలో 50 శాతం ఉండగా ఇండియాలో కేవలం 23 శాతం మాత్రమే ఉందన్నారు. ఇటువంటి పరిస్థితులు ఉంటే కుటుంబాలు పేదరికం నుంచి ఎలా బయటపడతాయని సీఎం అన్నారు. పేద విద్యార్థులకు ప్రతి ఏటా రూ.20వేలు వసతి దీవెన అందిస్తాం. డిగ్రీ, పీజీ జరిగే విద్యార్థులకు రెండు విడతలుగా రూ.20వేలు ఇస్తాం తరువాయి 2లో..




## భారత్‌తో 3 బిలియన్ డాలర్ల రక్షణ ఒప్పందం - ట్రంప్

అమెరికా వద్ద భారత్.. హెలికాప్టర్లు కొనుగోలు చేయనున్నది. మూడు బిలియన్ల డాలర్ల రక్షణ ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. సోమవారం మొతేరా స్టేడియంలో మాట్లాడుతూ.. ఇండియాను అమెరికా ప్రేమిస్తోందని ట్రంప్ అన్నారు. భారత్‌ను అమెరికా ప్రేమిస్తుందన్న విషయాన్ని చెప్పేందుకు

## పురాణపండ శ్రీనివాస్‌కు ఆర్కే రోజా ప్రశంసలు



శ్రీకాళహస్తి: శ్రీశైలం దేవస్థానం పూర్వ ప్రత్యేక సలహాదారులు, ప్రముఖ రచయిత పురాణపండ శ్రీనివాస్ రచించిన 'శివోహమ్' గ్రంథాన్ని మహాశివరాత్రి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరునికి బహూకరించారు. నగరి ఎమ్మెల్యే ఆర్కే రోజా తరువాయి 2లో..



# నమస్తే ట్రంప్

- ఇరు దేశాల స్నేహ సంబంధాలు మరింత మెరుగుపడాలి
- భారత్, అమెరికా ఎప్పటికీ నమ్మదగ్గ స్నేహితులు
- సబర్మతీ ఆశ్రమాన్ని సందర్శించిన ట్రంప్
- మొతెరాలో ఇదొక కొత్త చరిత్ర
- హాజరైన సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు
- ప్రధాని నరేంద్ర మోదీ

అహ్మదాబాద్: ప్రపంచంలోనే అతిపెద్ద స్టేడియంగా పేరుపొందిన మొతెరా క్రికెట్ స్టేడియం భారత్ మాతాకీ జై నినాదాలతో హోరెత్తింది. లక్షా 20 వేల సీటింగ్ సామర్థ్యం ఉన్న స్టేడియం జనంతో కిక్కిరిపోయింది. సినీ, రాజకీయ, వ్యాపార, క్రీడా ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, తరువాయి 2లో..




-------→ వార్త 8వ పేజీలో.. ←-------

## అఖిలభారత న్యాయవాదుల 10వ సదస్సు

విజయవాడ: అఖిలభారత న్యాయవాదుల 10వ సదస్సును ఏర్పాటు చేశారు. ఐఏఎల్ జాతీయ అధ్యక్షుడిగా సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది రాజేంద్ర సింగ్ ఛీమా ఎన్నికైయారు. అలాగే ప్రధానకార్యదర్శిగా బొమ్మసాని ప్రభాకర్, మురళీధర్, చలసాని అజయ్ ను నియమించారు. అమరావతి రైతుల పోరాటానికి జాతీయ న్యాయవాదుల సదస్సు మద్దతు తెలిపింది. అమరావతి రైతులకు మద్దతుగా ఐఏఎల్ సదస్సు తీర్మానం తీసుకుంది. ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ విధానం తీసుకురావాలని మరో తీర్మానం ప్రకటించింది.

# నవరత్నాలతో నవశకం

- ఉన్నత చదువులకు దూరం కాకూడదు
- భవిష్యత్తు మెరుగవడానికి చదువే పెట్టుబడి
- జగనన్న వసతి దీవెన ప్రారంభం
- పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు



విశాఖపట్నం : రాష్ట్రంలో నవరత్నాలతో నవశకం రానున్నదని, జగనన్న వసతి దీవెన కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.2278 కోట్లు విద్యార్థుల తల్లుల ఖాతాలలో జమ చేయనున్నట్టు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక గురజాడ కళాక్షేత్రంలో జగనన్న వసతి దీవెన లబ్ధిదారులకు కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనంతో ప్రారంభించారు. ముఖ్యమంత్రి సందేశాన్ని అధికారులు చదివి వినిపించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జిల్లాలో 1, 05, 000 మంది విద్యార్థినీ, విద్యార్థులకు రూ.99 కోట్లు వారి తల్లుల ఖాతాలలో జమ అయినట్టు తెలిపారు. ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ తదితర ఉన్నత విద్య అభ్యసిస్తున్న వారికి పూర్తిగా ఫీజు తరువాయి 2లో..



# బలవంతపు భూసేకరణ చేయవద్దు

### ఆర్డీవో కార్యాలయం ముందు జనసేన నాయకుల ధర్నా



నర్సీపట్నంః ఇళ్ల స్థలాలు గడిచిన ప్రభుత్వాలు పట్టాలు ఇస్తే ఈ ప్రభుత్వం మరలా అదే భూమిని లబ్ధిదారులు నుంచి బలవంతపు సేకరణ చేసి కొత్త లబ్ధిదారులకు మంజూరు చేసే ప్రయత్నం విరమించుకోవాలని జనసేన నియోజకవర్గ నాయకులు రాజాన వీరసూర్యచంద్ర ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ నాతవరం మండలంలో చెర్లోపాలెం, లక్ష్మీపురం, పార్వతీపురంలో ఇది వరకే కొంత మందికి పట్టాలు ఇచ్చారన్నారు. మరలా అదే స్థలంలో పట్టాలు ఇవ్వడం కోసం పాత లబ్ధిదారులను ఖాళీ చేయించే ప్రయత్నం చేస్తుందన్నారు. ఇది ఎంత వరకు సమంజసమన్నారు. ప్రభుత్వానికి అనుకూలంగా ఉండే వైసిపి, వారికి ఒకేలా సామాన్య ప్రజలకు మరోలా సేకరణ ఉండకూడదన్నారు. ఇది ఏ మాత్రం శ్రేయస్కరం కాదన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం గ్రామీణ అధ్యక్షులు వూడి కళ్యాణ్ చక్రవర్తి, నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, గొలుగొండ మండల అధ్యక్షులు ముప్పిన రామకృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు పినపోతల పోతురాజు, వాక జానీ, గుడివాడ కృష్ణ పాల్గొన్నారు.

# టీడీపీ హయంలోనే ఆధార్ కార్డులో పేర్లు మార్చారు



నర్సీపట్నంః గత తెలుగుదేశం పార్టీ హయాంలో జన్మభూమి కమిటీ సభ్యులు ఆధార్ కార్డులో పేరు మార్చి పింఛన్లు పొందిన సంగతి మర్చిపోయారా అని వైసిపి నర్సీపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ ఆరోపించారు.

సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గతంలో ఆధార్ కార్డులుపై వయసు మార్పులు చేసి పింఛన్లు పొందుతున్నారని, ఆ సంగతిని గ్రహించిన మాజీ మంత్రి ఆధార్ కార్డు మార్పు చేసిన మీ సేవ కేంద్రాల పై చర్యలకు ఆదేశించిన విషయం తెలియదా అని ప్రశ్నించారు. రేషన్ కార్డులో పేరు వయసు మార్చినంత మాత్రాన పింఛను వస్తుందా అన్నారు. టీడీపీ నాయకులు విజయ్ విషయం తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందన్నారు. 8 నెలల ప్రభుత్వ పాలనపై ఎక్కడ అవినీతి జరగకుండా పరిపాలన జరుగుతుందన్నారు. బైపురెడ్డిపాలెం గ్రామంలో జన్మభూమి కమిటీ నిర్వాహం వల్ల ఐదు సంవత్సరం పాటు పింఛన్ లేకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గొలుసు నరసింహమూర్తి, భేతిరెడ్డి విజయ్ కుమార్, సిరసపల్లి నాని, శేషు, కిల్లాడ లావరాజు, బయపురెడ్డిపాలెం నాయకులు చినబాబు పాల్గొన్నారు.

# జీడిమామిడి తోటలకు ప్రొసీసింగ్ కిట్లు ఎంతో ఉపయోగకరం

### అనంతగిరి వెలుగు ఏపీఎం సురేష్



జీడి మామిడి తోటలకు ప్రొసీసింగ్ కిట్లు పంపిణీ చేస్తున్న అనంతగిరి వెలుగు ఏపీఎం సురేష్

అనంతగిరి : అనంతగిరి మండలంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ, రైతు, ఉత్పత్తి దారుల సంఘం, జీడి మామిడి ప్రొసెసింగ్ కిట్టు నిమిత్తం స్థానిక వెలుగు ఆఫీస్ లో రైతు ఉత్పత్తి దారుల సంఘం రైతులకు అనంతగిరి మండలంలో100 కిట్లు కు గాను ఏడు గ్రూపులకు 70 మంది రైతులకు అనంతగిరి వెలుగు ఏపీఎం సురేష్, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల గురించి ఇస్తున్న కిట్లు తో జీడి మామిడి తోటలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్య క్రమంలో...

సిసి, కే.దాసు, ఏ ఈఎస్, బి, స్వాతి పాల్గొన్నారు ఇంకా కిట్లు రాని రైతు లకు (మిగిలిన గ్రూప్ రైతులకు) పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వారి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరుగుతుందని వెలుగు ఏపీఎం సురేష్ తెలిపారు.



సోమవారం పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 4 అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో ఎస్.మల్లిబాబు తెలిపారు.వీటిలో ఇళ్ల స్థలాలు ఇప్పించమని మూడు అర్జీలు,అర్హత ఉన్నప్పటికి అమ్మఒడి పథకం క్రింద సొమ్ము జమకాలేదని ఇప్పించమని ఒకటి అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో తెలిపారు.

# బీజేపీ నగర అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర భీమిలి పర్యటన



భీమునిపట్నం : జివిఎంసి వార్డుల పర్యటనలో భాగంగా బీజేపీ నగర అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర భీమిలి లో పర్యటించారు. భీమిలి బీజేపీ అధ్యక్షుడు డా. సత్తరవు వాయునందన రావు అధ్యక్షతన భీమిలి డివిజన్ బిజెపి నాయకులతో సమావేశం అయ్యారు. డివిజన్ రూట్ మ్యాప్ ను పరిశీలించారు. వార్డులలో వివిధ కమ్యూనిటీల పరంగా జనాభా తెలుసుకున్నారు. రాబోయే స్థానిక ఎన్నికలకు బీజేపీ, జనసేన కలిసి పోటీ చేయనున్న నేపథ్యంలో ఎన్నికలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. నగర అధ్యక్షుడు గా ఎన్నికైన తర్వాత రవీంద్ర భీమిలి రావడంతో వాయు నందనరావు రవీంద్రను శాలువా కప్పి సన్మానించారు. అనంతపురం కీటిన పేట ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఉప్పాడ అప్పారావు, వాసుపల్లి శ్రీహరి, మహిళా మోర్చా నాయకురాలు పరిమళ, డి.లీలా వతి, ఇందుమతి, కె. రాజారావు, పల్లా భరత్ కుమార్, వి.సాయి, సిహెచ్ రవితేజ, డి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# సమాజం మిమ్మల్ని చూసి గర్వించాలి

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి




ఆంధ్రాయూనివర్శిటీ : సమాజం గర్వించే స్థాయికి ప్రతీ విద్యార్థి ఎదగాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ఏయూ స్నాతకోత్సవ మందిరంలో హ్యూమన్ రిసోర్స్ విద్యార్థుల జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక సంబరం జినియో ఫెస్ట్ 20ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థి తన విజయానికి కారణమైన వ్యవస్థను, సంస్థను మరువరాదన్నారు. విజయం సాధించడం కంటే మనం ప్రయానించిన మార్గం ఎంతో ప్రధానమన్నారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను సాఫ్ట్‌స్కిల్స్‌ను పెంపొందించుకోవడానికి కృషిచేయాలన్నారు.త్వరలో కార్పొరేట్ సమాజంలో అడుగిడ తారన్నారు. దీనికి విద్యార్థులు మానసికంగా సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ రంగంలో ఉపాధిని నిలుపుకోవడానికి నిరంతరం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అదనపు నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఎంతో అవసరమన్నారు. మార్పులను గమనిస్తూ తదనుగుణంగా విద్యార్థులను తీర్చి దిద్దాల్సిన అవసరం ఉందన్నారు. సంక్లిష్టమైన పరిస్థితుల్లో పనిచేస్తే మెరుగైన నైపుణ్యాలు అలవడతాయన్నారు. సదస్సు కన్వీనర్, విభాగాధిపతి ఆచార్య కె.జాన్ మాట్లాడుతూ హెచ్ఆర్ నిపుణులకు మంచి డిమాండ్ ఉందన్నారు.

# ప్రతీ విద్యార్థి చదువుకోవడమే ప్రభుత్వ లక్ష్యం



అనకాపల్లి : రాష్ట్రంలో ప్రతీ విద్యార్థి చదువుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతి ఎమ్మెల్యే అమర్‌నాథ్ అన్నారు. సోమవారం స్దానిక రావుగోపాలరావు కళాక్షేత్రంలో జగనన్న విద్యాదీవెన, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్బంగా ఎంపీ సత్యవతి మాట్లాడుతూ డబ్బులేక చదువుకోలేని పరిస్తితులు రాష్ట్రంలో ఉండకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమ్మఒడి ఫీజు రియాంబర్స్‌మెంట్ జగనన్నా విద్యావసతి, నాడు నేడు వంటి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే శాసన సభ్యులు గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ చదువుకునే ప్రతీ ఒక్కరికి చేయూత అందించాలనే లక్ష్యంతో ఆర్దిక భరోవ ఇస్తూ పధకాలకు రూపకల్పన చేసారన్నారు. ముఖ్యమంత్రి ముందు చూపుతో పాలన సాగిస్తున్నారన్నారు. ప్రతీ ఒక్కరూ ఆయన ప్రవేశ పెడుతున్న సంక్షేమ కార్యాక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు అలాగేవైసీపీ రాష్ట్ర కార్యదర్సి దంతులూరి దిలీప్ కుమార్, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయకర్త దాడి రత్నాకర్ పట్టణ పార్టీ అద్యక్షుడు మందపాటి జానకిరామరాజు, వైసీపీ నాయకులు దాడి జయవీర్ గొర్లి సూరిబాబు, డాక్టర్ కాంౖడేగుల విష్ణుమూర్తి, నారపిన్ని చంద్రశేఖర్,ఆళ్ల నాగేశ్వరరావు, పలకా రవి తదితరులు ప్రసంగించారు. ఆర్డీవో జక్కుల సీతారామరావు, జోనల్ కమీషనర్ శ్రీరామమూర్తి, జగనన్న విద్యా దీవెన కార్యక్రమ వివరాలను వివరించారు.

నియోజకవర్గం నలుమూలల నుండి వైసీపీ కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## పిల్లలకిచ్చే ఆస్తి చదువే..

వసతి, భోజనం ఖర్చుల కోసం విద్యార్థుల తల్లులకు అందిస్తాం. కుటుంబంలో ఎంతమంది విద్యార్థులుంటే అంతమందికి ఇస్తామని సీఎం తెలిపారు. 1 లక్ష 87వేల మందికి ఈ పథకం వర్తిస్తుందన్నారు. వసతి దీవెన కింద రూ. 2,300 కోట్లు ఖర్చు చేస్తామని పేర్కొన్నారు. పేదల జీవితాలలో మార్పు తీసుకురావడానికే ఈ వసతి దీవెన పథకం అని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో విద్యా దీవెన పథకం కింద ఏడాదికి 3,700 కోట్లు ఖర్చు చేయబోతున్నామని వెల్లడించారు. ఈ రెండు పథకాలతోనే 6,000 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. అమ్మ ఒడి పథకం ద్వారా 6,400 కోట్లు ఖర్చు చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మార్చబోతున్నామన్నారు. మన బడి- నాడు నేడు ద్వారా 45 వేల ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల రూపురేఖలు మారతాయన్నారు. మనం పిల్లలకి ఇచ్చే ఆస్తి చదువే అని సీఎం తెలిపారు. తెలుగును తప్పనిసరి చేస్తూనే ఈ ఏడాది జూన్ నుంచి ప్రతీ పాఠశాలలో ఆరవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం బోధన ప్రారంభించబోతున్నామన్నారు. మన విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా ఉండాలన్నారు. పేద, మధ్యతరగతి పిల్లల కోసం ఆలోచించే ప్రభుత్వం మనది. మహిళా సాధికారికతకు కట్టుబడిన ప్రభుత్వం మనది. దశల వారీ మద్య నిషేధం ద్వారా జీవితాలలో మంచి మార్పులు వస్తాయని తెలిపారు. పేదల సంక్షేమం కోసం శ్రమిస్తున్న మా ప్రభుత్వంపై కొందరు నిత్యం విమర్శలు చేస్తున్నారు. రాష్ట్రంలో 25 లక్షల్ మంది నిరుపేదలకి రికార్డు స్థాయిలో ఉగాదికి ఇళ్ల స్థలాలు ఇవ్వబోతుంటే కొన్ని పత్రికలు, మీడియాల తప్పుడు ప్రచారాన్ని ఏమనాలి. చంద్రబాబును ప్రజలు మరిచిపోతారనే భయంతోనే ఆ పత్రికలు, ఛానెళ్లు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. ఏ తప్పు చేయకపోయినా రాక్షసులతో యుద్ధం చేయాల్సి వస్తోంది. ఇందుకు దేవుడి దయ, ప్రజల దీవెనలు కావాలి. రాష్ట్రంలో ఉంది.. ప్రతిపక్షం కాదు..రాక్షసులు అని సీఎం జగన్ విమర్శించారు.

**దిశ పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించిన సీఎం వైఎస్ జగన్..**

పోలీస్ బేరక్స్‌లో నిర్మించిన దిశ పోలీస్‌స్టేషన్‌ను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీసులకు ఆయన దిశానిర్దేశం చేశారు. మహిళల భద్రత, సత్వర న్యాయం జరగాలన్నారు.

## నమో ఆదర్శనీయుడు

ంతమైన ప్రధానుల్లో మోదీ ఒకరు. భారతీయులు ఏదైనా సాదించగలరనేందుకు మోదీ నిదర్శనం.

**ఆర్థిక ప్రబల శక్తిగా భారత్**

భారత్ ఆర్థిక ప్రబల శక్తిగా ఎదిగింది. దేశంలో ప్రతి గ్రామానికి విద్యుత్ సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. 12 కోట్ల మందికి పైగా ప్రజలు ఇంటర్‌నెట్ వాడుతున్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో ఎంతో పురోగతి సాధించింది. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా భారీ స్థాయిలో మధ్యతరగతి ప్రజలు ఉన్నారు

**సచిన్, కోహ్లీలు ఇక్కడే..**

ప్రపంచ క్రికెట్‌లో అద్భుతాలు సృష్టించి సత్తా చాటిన క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీల పుట్టినిల్లు భారతేనని కొనియాడారు. భవిష్యత్‌లో భారత్ అద్భుత శక్తిగా ఎదిగే అవకాశం ఉంది. ఈ దశాబ్దంలో భారత్ అత్యధిక విజయాలు సాధించింది. ఈ భారీ ప్రజాస్వామ్య దేశాన్ని ప్రధాని మోదీ శాంతియుతంగా ముందుకు తీసుకువెళ్తున్నారు.

## నమస్తే ట్రంప్..

ప్రథమ మహిళ మెలానియా ట్రంప్‌ను సభకు పరిచయం చేసిన అనంతరం ప్రధాని మోదీ నమస్తే ట్రంప్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభికులతో సమస్తే ట్రంప్ అంటూ పలికించారు. అమెరికా, భారత్ జాతీయా గీతాలాపన అనంతరం భారత్ మాతాకీ జై అంటూ ప్రధాని మోదీ ప్రసంగం ప్రారంభించారు. నమస్తే ట్రంప్ అంటూ సభికులను పలకరించారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొతేరాలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియానికి చేరుకున్నారు. లక్షా 20 వేల సీటింగ్ సామర్థ్యం ఉన్న స్టేడియం జనంతో కిక్కిరిపోయింది. స్టేడియం వేదికపై భారతీయ విశిష్టతను తెలియజెప్పేలా కార్యక్రమాలు నిర్వహించారు. ఇరు దేశాధినేతలు సభికులకు అభివాదం చేశారు. అనంతరం భారత్, అమెరికా జాతీయ గీతాలను ఆలపించారు. ప్రధాని నరేంద్ర మోదీ నమస్తే ట్రంప్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నమస్తే ట్రంప్ అంటూ సభికులతో పలికించారు. భారత్-అమెరికా సంబంధాలు వర్ధిల్లాలి అని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. భారత్-అమెరికా స్నేహం పరిఢవిల్లాలని నినదించారు. ఆయన మాట్లాడుతూ... మొతెరా క్రికెట్ స్టేడియంలో ఒక కొత్త చరిత్ర ప్రారంభమైంది. అహ్మదాబాద్‌లో నమస్తే ట్రంప్ పేరుతో కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ట్రంప్, ఆయన కుటుంబం సబర్మతీ ఆశ్రమాన్ని సందర్శించారు. మహాత్మాగాంధీకి ఘనంగా నివాళులర్పించారు. ఇది గుజరాతీ గడ్డ అయినా యావత్తు దేశమంతా దీన్ని స్వాగతిస్తోంది. భిన్నత్వంలో ఏకత్వం అన్నదానికి ఇదే నిదర్శనం. ట్రంప్ ఆయన భార్య మెలానియా, కూతురు ఇవాంక, అమెరికా యావత్తు భారత్‌తో బలమైన సంబంధాలను కోరుకుంటోంది. అహ్మదాబాద్‌కు ఎంతో చరిత్ర ఉంది. భారత స్వాతంత్ర్య పోరాటంలో సబర్మతీ నదికి విశిష్టపాత్ర ఉంది. మనం అనుసరిస్తున్న భిన్నత్వంలో ఏకత్వం.. భారత్ అమెరికాలను కలుపుతుంది. స్టాచ్యు ఆఫ్ లిబర్టీ - స్టాచ్యూ ఆఫ్ పటేల్ మధ్య సంబంధముంది. ఇరు దేశాల స్నేహ సంబంధాలు మరింత మెరుగుపడాలి. ట్రంప్ రాక దీనికి కచ్చితంగా దోహదపడుతుది. అభివృద్ధి, సౌభ్రాతృత్వానికి బాటలు వేస్తుంది. అమెరికాలో సమాజాభివృద్ధికి మెలానియా కృషిని ప్రశంసిస్తున్నాం. బాలల సంక్షేమానికి మెలానియా చేసిన కృషి అభినందనీయం. ఇవాంక రెండేళ్ల క్రితం భారత్‌కు వచ్చారు. మరోసారి ఇవాంకకు స్వాగతం పలకడానికి సంతోషిస్తున్నాఅని మోదీ పేర్కొన్నారు.

### *భారత్‌తో 3 బిలియన్ డాలర్ల రక్షణ ఒప్పందం - ట్రంప్*

మెలానియా, నేను 8వేల కిలోమీటర్ల దూరం నుంచి వచ్చినట్లు ట్రంప్ చెప్పారు. మొతేరా స్టేడియం అద్భుతంగా ఉందన్నారు. తనకు వెల్కమ్ పలికిన తీరు పట్ల థ్యాంక్స్ చెప్పారు. ఈ ఆతిథ్యాన్ని తన కుటుంబం ఎప్పటికీ మరిచిపోదన్నారు. గతంలో ఎన్నడూ ఇలాంటి రోడ్ షోలను చూడలేదన్నారు.

# నవరత్నాలతో నవశకం

రీయింబర్స్‌మెంట్‌తో పాటు వసతి, భోజనం ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందిస్తామని పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు నేడు జగనన్న వసతి దీవెన కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విజయనగరం జిల్లాలో ప్రారంభించారని తెలిపారు. ఐటిఐ చదువుతున్న అర్హులైన ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.10,000 చొప్పున, పాలిటెక్నిక్ చదువుతున్న అర్హులైన ప్రతి విద్యార్థికి రూ.15,000 చొప్పున, డిగ్రీ ఆపై కోర్సులు చదివే అర్హులైన వారికి రూ.20,000 చొప్పున విద్యార్థుల తల్లుల బ్యాంకు అకౌంట్లలో రెండు దఫాలుగా జమ చేస్తారని తెలిపారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ ఉన్నత చదువులకు దూరం కాకూడదని, భవిష్యత్తు మెరుగవడానికి చదువే పెట్టుబడి అని తెలిపారు. రాష్ట్రంలో అవినీతి రహిత పరిపాలనను అందిస్తున్నామని, నాయకులు, అధికారులు అంకితభావంతో పని చేస్తున్నారని తెలిపారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల అభివృద్ధికై, అసమానతలు తొలగించేందుకు 3 రాజధానులను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో గజం స్థలం కూడా కబ్జా కాకుండా కచ్చితంగా వ్యవహరిస్తామని తెలిపారు. మహిళల రక్షణ, భద్రత కోసం దిశ చట్టాన్ని రూపొందించినట్టు తెలిపారు. వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై దృష్టి సారించిందని తెలిపారు. నాడు నేడు కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగు చేస్తున్నట్టు తెలిపారు. శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చక్కగా చదువుకోవాలని తెలిపారు. జీవీఎంసీ కమిషనర్ జి. సృజన మాట్లాడుతూ కేవలం డబ్బు లేనంత మాత్రాన చదువు మానేయాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం సహాయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ సంయుక్త సంచాలకులు రమణ మూర్తి, ఉప సంచాలకులు రామారావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బి. సి. కార్పొరేషన్ ద్వారా 33 మంది లబ్ధిదారులకు రూ.3.84 కోట్ల రుణాలు అంతకుముందు పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు గురజాడ కళాక్షేత్రం ప్రాంగణంలో బీసీ కార్పొరేషన్ ద్వారా, బ్యాంకు తో సంబంధం లేకుండా, ఎన్ బి సి ఎఫ్ డి సి పథకం కింద 33 మంది లబ్ధిదారులకు రూ.3.84 కోట్ల విలువైన రుణాలను అందజేశారు.

యూనిట్ విలువలో 65 శాతం టర్మ్ లోను, 25 శాతం సబ్సిడీ, 10 శాతం లబ్ధిదారుల వాటాగా ఉంటుందని తెలిపారు.

## పురాణపండ శ్రీనివాస్‌కు ఆర్కే రోజా ప్రశంసలు

చేతుల మీదుగా 'శివోహమ్' గ్రంథం స్వామివారికి సమర్పించడం పట్ల శ్రీకాళహస్తి పండిత అధికార బృందం ఆనందం వ్యక్తం చేసింది. ఆలయ పండితులు ఈ గ్రంథాన్ని రచించిన పురాణపుండ శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు. తొలి ప్రతిని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి ఆర్‌కె రోజా అందజేశారు. అనంతరం రోజా మాట్లాడుతూ.. శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధానంలో దివ్య మంగళకరమైన గ్రంథాన్ని ఆవిష్కరించి, భ?క్తులకు అందజేయడం తన పురాకృత జన్మసుకృతంగా భావిస్తున్నానని అన్నారు. ఈ గ్రంథాన్ని రచించిన పురాణపండ శ్రీనివాస్‌కు ఆర్కే రోజా ప్రశంసలు తెలిపారు. శివరాత్రి శుభవేళని పురస్కరించుకుని శ్రీకాళహస్తి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో 'శివోహమ్' గ్రంథాలను అర్చక, వేదపండిత, భక్తులకు ఉచితంగా వితరణ చేశారు.

# ప్రపంచాన్ని జయించే ఒకే ఆయుధం విద్య



విజయనగరం: అమ్మఒడి, నాడు-నేడు కార్యక్రమాల ద్వారా విద్యా వ్యవస్థలో సంచలన మార్పులు వస్తున్నాయని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పినిపె విశ్వరూప్ అన్నారు. సోమవారం జగనన్న వసతి దీవెన పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టి ఆరునెలల్లో ఆంధ్రప్రదేశ్‌ను నాలుగో స్థానంలో నిలిపారని ఆయన అన్నారు. భవిష్యత్‌లో దేశ అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానం సాధిస్తుందని విశ్వరూప్‌పేర్కొన్నారు.

**సీఎం నిర్ణయం హర్షనీయం.. పుష్పశ్రీవాణి**

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పాముల పుష్ప శ్రీవాణి మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయాలు, ఆలోచనలు, పరిపాలనా తీరు చూస్తుంటే ఆనందంగా ఉందన్నారు. నెల్సన్ మండేలా చెప్పినట్టు ప్రపంచాన్ని జయించడానికి ఒకే ఆయుధం విద్య అని ఆమె అన్నారు. అటవంటి విద్యను సాధించేందుకు ఎదురయ్యే అడ్డంకులు తొలగించే విధంగా, విద్యపై ఆసక్తి కలిగేలా విద్య వ్యవస్థలో సీఎం వైఎస్ జగన్ మార్పులు తీసుకు వస్తున్నారని ఆమె తెలిపారు. సీఎం జగన్ పాదయాత్రలో విన్నారని.. ఈరోజు ప్రజలకు అండగా ఉన్నారని ఆమె గుర్తు చేశారు. అనేక అవరోధాలు దాటి ప్రతి పేద విద్యార్థి ఉన్నత స్థాయికి చేరే విధంగా ప్రభుత్వం పథకాలను తీసుకొస్తుందన్నారు. జిల్లాలో ఉపాధి అవకాశాల కోసం వలస వెళ్లినవారు, అక్కడ ప్రాణాపాయ స్థితుల్లో పనులు చేసుకుంటూ ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి ఉందన్నారు. ఆ పరిస్థితులు అధిగమించేలా విశాఖ పరిపాలన రాజధాని రాబోతుందని పుష్పశ్రీవాణి అన్నారు. సీఎం జగన్ దేశంలోనే ఆదర్శవంతమైన ముఖ్యమంత్రి అని ఆమె కొనియాడారు. గిరిజన మహిళగా నేల మీద కూర్చుని విద్యను అభ్యసించి, ఉపాధ్యాయునిగా ఉన్న తనకు గొప్ప గౌరవం ఇచ్చిన సీఎం జగన్ అభిమానాన్ని మరచిపోలేనని ఆమె పేర్కొన్నారు.

**సీఎం ప్రోత్సాహకాలు భేష్..శంకర నారాయణ**

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ మంత్రి శంకర నారాయణ మాట్లాడుతూ.. గతంలో చంద్రబబాబును ఇచ్చిన ప్రోత్సాహకాల కంటే ఎక్కువగా సీఎం వైఎస్ జగన్ ఇస్తున్నారని గుర్తు చేశారు. అవినీతిలో కూరుకుపోయిన చంద్రబాబు తన మంది మార్భాలన్ని కాపాడుకునేందుకు కులం రంగు పూస్తున్నారని మండిపడ్డారు. తప్పులు కప్పిపుచ్చుకునేందుకు ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని శంకర్ నారాయణ అన్నారు.

## మంచు ముసుగులో ఏటవతల గ్రామాలు

నాతవరం: మండలంలో ఏటవతల గ్రామాలైన పెదగొలుగొండపేట, చినగొలుగొండపేట, శరభూపాలపట్నం, గునుపూడి తదితర గ్రామాల్లో సోమవారం దట్టంగా మంచు కురిసింది. దీంతో వాహన చోదకులు లైట్లు వేసుకొని రాకపోకలు సాగించారు. ఉదయం వాకింగ్‌కు వెళ్లేవారు, శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు కాస్త ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ మంచు వల్ల జీడిపూత మాడిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## సమాజం మిమ్మల్ని చూసి గర్వించాలి

**వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**

ఆంధ్ర విశ్వకళాపరిషత్: సమాజం గర్వించే స్థాయికి ప్రతీ విద్యార్థి ఎదగాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ఏయూ స్నాతకోత్సవ మందిరంలో హ్యూమన్ రిసోర్స్ విద్యార్థుల జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక సంబరం జినియో ఫెస్ట్ 20ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థి తన విజయానికి కారణమైన వ్యవస్థను, సంస్థను మరువరాదన్నారు.

విజయం సాధించడం కంటే మనం ప్రయాణించిన మార్గం ఎంతో ప్రధాన మన్నారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను సాఫ్ట్‌స్కిల్స్‌ను పెంపొందించుకోవడానికి కృషి చేయాలన్నారు. సదస్సు కన్వీనర్, విభాగాధిపతి ఆచార్య కె.జాన్ మాట్లాడుతూ హెచ్‌ఆర్ నిపుణు లకు మంచి డిమాండ్ ఉందన్నారు. విభాగం బలమైన పూర్వవిద్యార్థులను సంపదగా కలిగి ఉందన్నారు. ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.సత్యనారాయణ మాట్లాడుతూ యువత ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగా ల్సిన అవసరం ఉందన్నారు.

# వినియోగదారులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

## కన్స్యూమర్ ఫోరమ్ జిల్లా జడ్జి సిహెచ్.సూర్య భాస్కరం




విశాఖ సిటీ: వినియోగదారుల చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని కన్స్యూమర్ ఫోరం జిల్లా జడ్జి సిహెచ్ సూర్య భాస్కరం తెలిపారు. చాలామంది ప్రజలు వినియోగదారులుగా మోసపోతున్నప్పటికీ సరైన సమయంలో తగిన విధంగా స్పందించడం లేదని అన్నారు. ఈ కారణంగా చాలామంది మోసపోతున్నారని పేర్కొన్నారు.

వినియోగదారుల హక్కు సంస్థ సిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పివిజి విశ్వనాథ్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం మాధవధర వద్ద లాన్సమ్ గేటెడ్ కమ్యూనిటీ ఫంక్షన్ హాలులో వినియోగదారుల హక్కులు, బాధ్యత, వినియోగదారుల రక్షణ చట్టం, వినియోగదారుల మనోవేదన అనే అంశంపై బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమమానికి ఆమె రిసోర్స్ పర్సన్‌గా హాజరయి వినియోగదారుల చట్టాల పై పలువురికి ఆహాగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కన్స్యూమర్ రైట్స్ 2019 యాక్ట్ ప్రకారం వినియోగదారులు తమ హక్కులను కాపాడుకోవచ్చని చెప్పారు. ఐదు లక్షల లోపు కోర్టు ఫీజు లేకుండా కేసులు వేయొచ్చని తెలిపారు. లాయర్ లేకుండా తమ కేసులను తామే వాదించుకొవచ్చని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా వినియోగదారుల హక్కు సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వికాస్ పాండే మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు బాధ్యతలపై ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని చెప్పారు. వినియోగదారుల రక్షణ చట్టాల పై మరింత అవగాహన ఉండాలన్నారు.

వినియోగదారుల హక్కుల గురించి సాధారణ ప్రజలలో అవగాహన కల్పించడానికి ఈ బహిరంగ సభను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల హక్కుల సంస్థ జిల్లా కార్యదర్శి ఎన్.పి రాజా, నగర కన్వీనర్ ఇక్బాల్ జాఫర్, కార్యదర్శి ఎస్వి రవి కుమార్, సిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పివిజి విశ్వనాథ్, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు ధరణి, తదితరులు పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యతనివ్వండి

**జివియంసి స్పందనకు 164 పిర్యాదులు**



విశాఖపట్నం : జివియంసి అదనపు కమిషనర్ తమీమ్ అన్సారియా స్పందన కార్యక్రమంలో సోమవారం ఫిర్యాదుదారులను స్వీకరించారు. అవి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించి యున్నారు. అదేవిధంగా ఫిర్యాదు పరిష్కారం అయిన తరువాత ఆ విషయాన్ని ఫిర్యాదు దారుకు తెలియజేయడంతోబాటు స్పందన రిజిష్టర్‌లో నమోదు చేయాలని వివరించారు.

జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మరియు జోనల్ కార్యాలయాల్లో సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి మొత్తం 164 ఫిర్యాదులు అందాయి. పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 57, ఒకటవ జోన్‌కు సంబంధించి 13, మూడవ జోన్‌కు సంబంధించి రెండు, నాలుగవ జోన్‌కు సంబంధించి 9 , ఐదవ జోన్‌కు సంబంధించి 50, ఆరవ జోన్‌కు సంబంధించి 30, అనకాపల్లి జోన్‌కు సంబంధించి రెండు, భీమిలి జోన్‌కు సంబంధించి ఒకటి ఫిర్యాదులందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 35, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 11 , ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 44, హార్టికల్చర్ విభాగానికి సంబంధించి నాలుగు, యుసిడి విభాగానికి సంబంధించి 21, జె.డి మరియు ఎఫ్‌ఎ అండ్ ఎఓ (ఎఫ్ఎసి) కు సంబంధించి రెండు, ఇ.ఇ (పి.ఎల్ అండ్ సి) విభాగానికి సంబంధించి ఒకటి, అదనపు కమిషనర్-3 కు సంబంధించి ఒకటి, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 30, ఇతరులకు సంబంధించి 15 పిర్యాదులు అందాయి.

## డయల్ యువర్ కలెక్టర్ కు 11 ఫోన్ కాల్స్

విశాఖపట్నం : సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ కు 11 కాల్స్ వచ్చాయి. రాచపల్లి చెరువులో అనధికారికంగా ఇసుకను అమ్ముకుంటున్నారని, నివారణ చర్యలు చేపట్టాలని మాకవరపాలెం మండలం రాచపల్లి గ్రామానికి ఎ. రాంబాబు అధికారులను కోరారు. మంచినీటి సమస్య 2 రోజుల నుండి ఉందని, తక్షణమే పరిష్కరించాలని బుచ్చయ్య పేట మండలం విఆర్‌ఆర్ పేట గ్రామానికి చెందిన వేగి మహాలక్ష్మి నాయుడు తెలుపగా, భవన నిర్మాణ కార్మికుల భీమా కోసం దరఖాస్తు చేసి (ఎర్రంశెట్టి నాగేశ్వరరావు, సత్యవతి, బలిరెడ్డి శివ) సంవత్సరం అవుతుందని, ఇంత వరకు ఒక్క క్లయిం గాని, దరఖాస్తుకు సంబంధించి రశీదు రాలేదని, దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని అనకాపల్లి మండలం అచ్చియ్యపేట గ్రామానికి చెందిన రమాలక్ష్మి కోరారు. తే 7.2.2020 దీన తనపై దాడి జరిగిందని,

రౌడీ లతో బెదిరింపులు వస్తున్నాయని, తనకు 70 సంవత్సరాల వయసు ఉందని, నా భార్య, నేను ఉంటున్నామని తనకు ప్రాణ రక్షణ కల్పించాలని విశాఖపట్నం లోని విశాలాక్షినగర్ కు చెందిన వై. రామన్ అధికారులకు విన్నవించారు. మాజీ సైనికుల భూమి కోసం అనకాపల్లి పట్టణానికి చెందిన ఉమా మహేశ్వరరావు, తమ ఏరియా లో ప్రభుత్వ భూమి ఆక్రమించి భవన నిర్మాణం చేపడుతున్నారని, డ్రైనేజీ ఆగిపోయిందని వెంటనే సమస్యలను పరిష్కరించాలని మద్దిలపాలెంలోని చైతన్య నగర్ కు చెందిన జిఎస్వి భాస్కర్ కోరారు. వీధి పేర్లకు బోర్డు లు లేవని చెంగలరావుపేట, ఎవిఎన్ కళాశాల ప్రాంతానికి చెందిన ఈశ్వరరావు, గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగంనకు ధృవ పత్రాలు పరిశీలన చేశారు కాని ఇంత వరకు ఎలాంటి సమాచారం లేదని చోడవరం మండలం రాంజోగిపాలెం గ్రామానికి చెందిన స్పందర్ రావు తెలిపారు. భూ సమస్య పై సబ్బవరం మండలానికి చెందిన సతీష్ బాబు రేషన్ కార్డు కొరకు సీతమ్మధార, విశాఖపట్నం నకు చెందిన ప్రసాద్, తదితరులు ఫోన్ కాల్స్ ద్వారా తమ సమస్యలను తెలియజేశారు.

# గీతంలో ఎన్ఎస్ఎస్ యువజనోత్సవాలు ప్రారంభం



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిదాయలయం వేదికగా జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలు సోమవారం ప్రారంభంఅయ్యాయి. రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల నుంచి దాదాపు 400 వందల మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ ఉత్సవాలుకు హజరయ్యారు. సంప్రదాయ దుస్తులలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు భారీ ర్యాలీని నిర్వహించిన అనంతరం మధర్ థెరీసా విగ్రహంవద్ద ఎన్ఎస్ఎస్ జెండాను గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ ఎగురవేశారు. ఈ సందర్భంగా గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ గాంధీ మహత్ముని స్పూర్తితో ప్రారంభించిన ఎన్ఎస్ఎస్ ఉద్యమంగా నేడు జాతీయ స్థాయిలో యువతను సమాజంతో అనుసంధానం చేస్తోందని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ ద్వారా చేపట్టే కార్యక్రమాల విలువ వెలకట్టలేనిదని తెలిపారు. ఎన్ఎస్ఎస్ వంటి యువజన సేవా సంస్థల ద్వారా సమాజంలో గణనీయమైన మార్పులు తీసుకురావచ్చునన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్ఎస్ఎస్ రాష్ట్ర స్థాయి అధికారి డాక్టర్ కె.రమేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు చేపడుతున్న కార్యక్రమాలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయని తెలిపారు. సమాజ ప్రగతికి, వివిధ అంశాలుపై ప్రజలలో చైతన్యం తేవడానకి ఎన్ఎస్ఎస్ విద్యా సంస్థలకు, సమాజానికి మద్య వారథిగా పనిచేస్తోందని పేర్కొన్నారు. గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ మాట్లాడుతూ గీతం విశాఖ, హైదరాబాద్, బెంగళూర్ ప్రాంగణాలలో మూడు వేల మందికి పైగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వివిధ కార్యక్రమాలలో పాల్గొంటున్నారని తెలిపారు. సమాజ సేవ విద్యార్థులకు అదనపు అర్హతగా పరిగణిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలు సందర్భంగా బంగాళాఖాతంలో సముద్రం అడుగుకు వెళ్ళి స్కూబా డైవింగ్ నైపుణ్యంతో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించిన విశాఖ స్కూబా డైవర్ల బృందాన్ని సన్మానించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డి నేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల నుంచి హజరైన వలంటీర్లుకు యువజనోత్సవాలలో బాగంగా మొదటి రోజున వ్యాసరచన, క్విజ్, మిమిక్రి, రంగోలీ, పోస్టర్ పెయింటింగ్, డిబేట్, సోలో సాంగ్స్, సోలో ఇన్‌స్ట్రిమెంట్, క్లాసికల్ డ్యాన్స్ తదితర పోటీలను నిర్వహించారు. స్థానిక బాలయోగి కళాప్రాంగణంలో ఉత్సవ వేధిక పై వివిధ సాంస్కృతిక కార్యమ్రాలను ప్రదర్శించారు.




# 11 వ వార్డులో జివిఎంసి అదనపు కమిషనరు తమీమ్ అన్సారియా క్షేత్ర పరిశీలన



విశాఖపట్నం : 11 వ వార్డు పరిధిలో జివిఎంసి అదనపు కమిషనరు తమీమ్ అన్సారియా, జోనల్ స్థాయి అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. పారిశుధ్య కార్మికులు యొక్క హాజరును ఎఫ్ఆర్ఎస్ పద్దతి (ముఖఛాయ) ద్వారా జరుగుతున్న తీరుతెన్నులను, ఒడబ్ల్యుఎమ్ఎస్ ప్దతి ద్వారా చెత్త సేకరించే విధానమును క్షేత్రస్థాయిలో పరిశిలించారు. కార్మికుల హాజరు శాతాన్ని ఎఎమ్ఓహెచ్ వారిని అడిగితెలుసుకున్నారు. 11 వ వార్డులో గల గాంధీ నగర్ మురికివాడలో పర్యటించి, అక్కడి ప్రజలను, మంచినీటి సరఫరా, విద్యుత్ దీపములు వెలుగుతున్న తీరు గూర్చి, మలేరియా సిబ్బంది చేసే పనులను, భూగర్భ డ్రైనేజి పనితీరు గూర్చి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. టి.పి.టి కాలనీలో నిర్మాణంలో ఉన్న రెండు భవనాలను తనిఖీ చేసి వాటి ప్లాను వివరాలను, అసిస్టెంటు సిటీప్లానరు వారిని అడిగితెలుసుకున్నారు. పి అండ్ టి కాలనీలో పారిశుధ్య పనివారుల పనితీరును క్షేత్రస్థాయిలో తనిఖీ చేసారు. గృహముల నుండి చెత్తను తడి-పొడి చెత్త గా వేరుచేసి, కార్మికులకు అందించవలసినదిగా వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

ఈ పర్యటనలో రెండవ జోన్ అధికారులు అయిన జోనల్ కమిషనర్ శ్రీనివాసరావు, ఎ.ఎం.ఓ.హెచ్ డా.జయరాం, ఎసిపి మహాపాత్రో, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వెంకటి, అసిస్టెంట్ కమిషనర్ (రెవిన్యూ) రమేష్, ఎ.ఇ (ఎలక్ట్రికల్) అన్నం నాయుడు, ఎ.ఇ (వాటర్ సప్లై) రహీమ్ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టరు, మలేరియా సిబ్బంది పాల్గోన్నారు.

## డయల్ యువర్ కమిషనర్‌కు 20 ఫిర్యాదులు

విశాఖపట్నం :- జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 20 ఫిర్యాదులు అందాయి. జివియంసి ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి ఆరు, రెండవ జోన్‌కు సంబంధించి ఒకటి, మూడవ జోన్‌కు సంబంధించి ఒకటి, నాలుగవ జోన్‌కు సంబంధించి రెండు, ఆరవ జోన్‌కు సంబంధించి ఎనిమిది, అనకాపల్లి జోన్‌కు సంబంధించి ఒకటి, ప్రాజెక్టు డైరక్టరు యుసిడి విభాగంకు సంబంధించి ఒకటి ఫిర్యాదులు అందాయి.

సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

# విజయభాను సంపాదకీయం

## ఇంటర్నెట్ భావవ్యక్తీకరణమే..

జమ్ము కశ్మీర్‌లో ఆంక్షల విషయంలో సుప్రీంకోర్టు శుక్రవారం ఇచ్చిన తీర్పు అక్కడివారికే కాదు, దేశ ప్రజలందరి ప్రాథమిక హక్కులకు భరోసా కలిగించేదిగా ఉన్నది. ఇంటర్‌నెట్ కలిగి ఉండే హక్కును స్పష్టంగా గుర్తించింది. ఇంటర్‌నెట్ రాజ్యాంగం హామీ ఇచ్చిన భావవ్యక్తీకరణ హక్కులో భాగమని న్యాయస్థానం స్పష్టం చేసింది. స్వేచ్ఛా సంచారం, ఇంటర్‌నెట్, ప్రాథమిక స్వాతంత్ర్యాలు నిరంకుశ అధికారంతో రద్దు చేయకూడదని సుప్రీంకోర్టు వివరించింది. ప్రభుత్వ నిర్ణయంతో విభేదించడం ఇంటర్‌నెట్ సౌకర్యం రద్దుచేయడానికి కారణం కాకూడదని కూడా పేర్కొన్నది. ఇంటర్‌నెట్‌ను రద్దుచేయడం స్వల్పకాలం మాత్రమే ఉండాలని, అదీ న్యాయ సమీక్షకు లోబడి ఉండాల్సిందేనని స్పష్టంచేసింది. సమావేశ హక్కుకు భంగకరమైన వలస పాలన కాలం నాటి 144వ సెక్షన్‌ను కూడా అదేపనిగా ఉపయోగించకూడదని చెప్పడం గమనార్హం. భిన్నాభిప్రాయాన్ని అణిచివేయడానికి ఈ సెక్షన్ ఒక ఉపకరణం కాకూడదని ఆక్షేపించింది. కశ్మీర్‌లో 370 అధికరణం రద్దు తర్వాత ఐదు నెలలకుపైగా కాలంలో వెలువరించిన ఆంక్షల ఉత్తర్వులను అన్నింటిని బయటపెట్టాలని, దీనివల్ల ప్రజలు వీటిని న్యాయస్థానంలో సవాలు చేయడానికి ఆస్కారం ఏర్పడుతుందని న్యాయస్థానం ఆదేశించడం కూడా గమనించదగినది. కేంద్రం దేశ భద్రత మొదలైన కారణాలను చూపుతూ కశ్మీర్‌లో కొన్ని నెలలుగా అమలవుతున్న ఆంక్షలను అమలుచేస్తున్నది. దేశవ్యాప్తంగా కూడా ఇటీవలి పోకడలు కొన్ని పౌరహక్కులకు భంగం కలిగించేవిగా ఉన్నాయనే ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది. ప్రభుత్వ ఆదేశాల వెనుక ఉన్న రాజకీయ ఉద్దేశాల జోలికి వెళ్ళ డం లేదనీ, భద్రతకు, ప్రజల స్వేచ్ఛకు మధ్య సమతుల్యం సాధించడం, ప్రజల హక్కుల పరిరక్షణ తమ అభిమతమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇంటర్‌నెట్ సౌకర్యాన్ని తొలిగించడం అంటే కర్ఫ్యూ విధించడం వంటిదే. దీనివల్ల వ్యక్తి కార్యకలాపాలను నియంత్రించి గ ృహ నిర్బంధం విధించినట్టుగా ఉంటుంది. అందుకే న్యాయస్థానం ఇంటర్‌నెట్‌ను రాజ్యాంగంలోని 19వ అధికరణంలో అంతర్భాగంగా స్పష్టం చేయవలసి వచ్చింది. ఈ అధికరణం ప్రకారం- పౌరులకు భావవ్యక్తీకరణ, సమావేశ స్వాతంత్ర్యాలు ఉంటాయి. ఇష్టమైన వ ృత్తి వ్యాపారాల ను సాగించుకునే స్వాతంత్ర్యం ఉంటుంది. కానీ ప్రభుత్వం ఇవేవీ పట్టించుకోకుండా ఏవైనా ఆందోళనలు తలెత్తినప్పుడల్లా ప్రభుత్వం ఇంటర్‌నెట్‌ను రద్దు చేయడం సాధారణమైపోయింది. ప్రజాస్వా మ్యస్ఫూర్తి లోపించిన ఫలితమిది. ఇటీవల ఉత్తరప్రదేశ్‌లో ఆందోళనలు చెలరేగగానే ప్రభు త్వం ఇంటర్‌నెట్ సేవలను నిలిపివేసింది. ఇంటర్‌నెట్‌పై ఆంక్షలకు సంబంధించిన వివరాలు ఆశ్చర్యం కొలిపేవిగా ఉన్నాయి. ఇంటర్‌నెట్ సేవలపై ఆంక్షలు విధించడంలో మన దేశం ప్రపంచంలోనే అగ్రశ్రేణిలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఇంటర్‌నెట్‌పై విధించిన ఆంక్షలలో 67 శాతం మన దేశంలోనే ఉన్నాయి. 2012 నుంచి మన దేశంలో 367 సార్లు ఇంటర్‌నెట్‌పై ఆంక్షలు పడ్డాయి. గతేడాది దాదాపు వందసార్లు ఆంక్షల విధిం పు జరిగింది. కశ్మీర్‌లో ఐదు నెలలకు పైగా ఇంటర్‌నెట్ లేదు. డిజిటల్ కార్యకలాపాలు జనజీవనం లో అంతర్భాగంగా మారిన ఈ కాలంలో యథాలాపంగా ఇంటర్‌నెట్ సౌకర్యాన్ని నిలిపివేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. పిల్లలు చదువుకోవడానికి నెట్‌పైనే ఆధారపడుతున్నారు. పౌరులు ప్రతి సమాచారానికి పౌరులు నెట్‌పైనే ఆధారపడుతున్నారు. చాలామంది తెల్లారితే చాలు ఉప్పు పప్పుతో సహా సమస్త నిత్యావసర వస్తువులు నెట్ ద్వారా కొంటున్నారు. ప్రయాణాలకు టికెట్ల కొనుగోలు కూడా నెట్ ద్వారానే సాగుతున్నది. వైద్య సేవలకు కూడా నెట్ ఉపయోగపడుతున్నది. అయినా ఈ ప్రాధాన్యాన్ని గుర్తించకుండా ప్రభుత్వం అత్యంత తేలిగ్గా ఆంక్షలు విధిస్తున్నది. మనం చైనాతో పోల్చుకోకూడదు కానీ ఇతర ప్రజాస్వామ్య దేశాల్లో తప్పనిసరైతే తప్ప నెట్‌పై ఆంక్షలు విధించరు. అట్లాగని ఈ దేశాలు భద్రత విషయంలో రాజీపడవు. దేశ భద్రతను, ప్రజాస్వామికహక్కును పరస్పర విరుద్ధంగా చూడటమే పెద్ద తప్పు. ఐదు నెలలకు పైగా కాలంలో జమ్ము కశ్మీర్‌లో విధించిన ఆంక్షల తీవ్రతను కూడా సుప్రీంకోర్టు గుర్తించిందనేది స్పష్టం. అందుకే ఈ ఆం క్షల వివరాలను బయటపెట్టాలని, దీనివల్ల న్యాయపరంగా సవాలు చేసే అధికారం ప్రజలకు ఏర్పడుతుందని వివరించింది. కశ్మీర్ పరిస్థితిపై అంతర్జాతీయంగా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడకుండా కేంద్ర ప్రభుత్వం తంటాలు పడవలసివస్తున్నది. విదేశీ దౌత్యవేత్తలతో కశ్మీర్ సందర్శన ఏర్పాటు చేయడం కూడా ఈ ఒత్తిడి నుంచి బయటపడటానికే. కశ్మీర్‌లో నిర్బంధం ప్రకటించి ఇప్పటికే ఐదు నెలలు దాటింది. దీర్ఘకాలం ఇదే పరిస్థితి కొనసాగితే అంతర్జాతీయంగా విమర్శలు పెరిగిపోతాయి. నిర్బంధం ద్వారానే సమస్యలను పరిష్కరించడం సాధ్యం కాదు.

# విద్యతోనే కుటుంబాల ప్రగతి

### రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి ధర్మాన క్రిష్ణదాస్



శ్రీకాకుళం: విద్యతోనే కుటుంబాలు ప్రగతి పథంలో పయనిస్తాయని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి ధర్మాన క్రిష్ణదాస్ అన్నారు. నరసన్నపేట డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన జగనన్న విద్యా దీవెన కార్యక్రమాన్ని మంత్రి సోమ వారం జిల్లాలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాగా చదువుకుంటే కుటుంబాలు బాగుపడతాయన్నారు. విద్యతోనే అభివృద్ధి ముడిపడి ఉందని జగన్ మోహన్ రెడ్డి విద్యకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారని చెప్పారు. ఏ ఒక్క పేదవాడు విద్యకు దూరం కారాదని, ఏ ఒక్క చిన్నారి నిర్వహణ ఖర్చుల లోపంతో విద్యను మధ్యలో వదిలివేయరాదని ఆలోచించారని చెప్పారు. ఐటిఐ విద్యార్థులకు ఏడాదికి రూ.10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేలు, డిగ్రీ ఆపై చదివే విద్యార్థులకు రూ.20 వేలు చొప్పున జనవరి ఫిబ్రవరి లలో మొదటి విడత, జూలై ఆగష్టులలో రెండవ విడత చెల్లించుట జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల వసతి, భోజన ఖర్చులకు తల్లుల ఖాతాల్లో వేస్తున్నారని పేర్కొన్నారు. జగనన్న విద్యా దీవెన కార్యక్రమం క్రింది పూర్తిగా ఫీజు రీయింబర్సుమెంటు చేయడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో జగనన్న వసతి దీవెన క్రింద సుమారు రూ.2,300 కోట్లను, విద్యా దీవెన క్రింద సుమారు రూ.3,700 కోట్లను అందిస్తున్నారని చెప్పారు. రాష్ట్ర విద్యాలయాలు, బోర్డులకు అనుబంధంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఇందుకు అర్హులని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వసతి దీవెన కరపత్రాన్ని మంత్రి ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో వసతి దీవెన నియోజకవర్గ ఇన్ ఛార్జ్ అధికారి కాశీవిశ్వనాథ్, తహశీల్దారు ప్రవల్లిక ప్రియ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.జ్యోతి ఫ్రెడరిక్, ఎం.పి.డి.ఓ, విద్యార్థులు, విద్యార్థుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# స్పందనకు వచ్చే అర్జీల సమస్యలను పరిష్కరించాలి

### - జిల్లా రెవెన్యూ అధికారి ఎం. శ్రీదేవి అధికారులకు ఆదేశం



విశాఖపట్నం : స్పందనకు వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అదికారి ఎం. శ్రీదేవి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ ఎం శ్రీదేవి మాట్లాడుతూ స్పందనకు వచ్చే అర్జీలు పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. అర్జీలు స్వీకరణలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం శ్రీదేవి తో పాటు డిఆర్డిఎ పిడి వి విశ్వేశ్వరరావు, జడ్పీ సీఈవో నాగార్జున సాగర్, జివిఎంసి ఎడిసి సన్యాసిరావు లు ఉన్నారు. జిల్లా అధికారులు డిఇఓ లింగేశ్వర్ రెడ్డి, సిపిఓ రామారావు, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ ఉప కమిషనర్ శ్రీనివాసరావు, తదితర జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి ఎ శ్రీనివాసరావు, స్పందన విభాగం పర్యవేక్షకులు ఎ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు అధిక ప్రాధాన్యత

### నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్



విద్యాదీవెన కార్డులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం : ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధా న్యత ఇస్తున్నారని నర్సీ పట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. సోమవారం నర్సీపట్నం సిటీ క్లబ్‌లో జగనన్న విద్యాదీవెన కార్డులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐటిఐ నుండి పిజి వరకు చదువుకునే వారికి జగనన్న విద్యాదీవెన కార్యక్రమం చేపడతామన్నారు. ఐటిఐ విద్యార్థులకు రూ.10వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15వేలు, డిగ్రీ ఆపై చదివే విద్యార్థులకు రూ.20వేలు ప్రతీ ఏటా అందజేయడం జరుగుతుందన్నారు. పేదరికం వల్ల ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమ్మఒడి పథకం ఏర్పాటు చేశారనన్నారు. అదే విధంగా జగనన్న విద్యాదీవెన పథకం ఏర్పాటు చేసి ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ పిజి చదువే విద్యార్థులకు ఆసరాగా నిలుస్తుందన్నారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీవో కె.లక్ష్మీశివజ్యోతి, మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, ఏఎస్‌డబ్ల్యూఓ తెరపల్లి సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, వివిధ మండలాలకు చెందిన ఎంపిడిఒలు, ఎంఇఒలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### బస్సులోనుండి జారిపడిన వ్యక్తికి గాయాలు

భీమునిపట్నం: బస్సులో నుంచి జారిపడి వ్యక్తి కి తీవ్ర గాయాలయినట్లు బీచ్ పెట్రోలింగ్ వాహనం ఎస్.ఐ సత్య నారాయణ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. నేరెళ్ళవలస కాలనీకి చెందిన గుర్రాల శ్రీను(30) తగరపువలసలో టైలర్ గా చేస్తున్నారు. కాగా రాత్రి పని పూర్తయిన తరువాత తన నివాసంనకు బస్సు లో బయలుదేరారు. కాగా నేరెళ్ళవలస దాటిపోతుందని బస్సు ఆపకముందే దిగే క్రమంలో దిగేందుకు ప్రయత్నం చేసి రోడ్డు పై వెనక్కి జారి పడ్డాడు. దీంతో తలకి, చేతికి తీవ్ర గాయాల య్యాయని ఎస్ ఐ సత్యనారాయణ తెలిపారు. క్షతగాత్రుడిని విశాఖ కెజిహెచ్‌కు తరలించి నట్లు తెలిపారు.

# ఇష్టపడి కష్టపడి చదివితే మంచి భవిష్యత్

### యలమంచిలి సిఐ నారాయణరావు



అచ్యుతాపురం : విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదివితే మంచి భవిష్యత్ ఉంటుందని యలమంచిలి సిఐ నారాయణరావు అన్నారు . సోమవారం స్థానిక కైట్స్ కళాశాలలో నిర్వహించిన ఫేర్ వెల్ డే వేడుకలలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు . విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదివి తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషిచేయాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి .ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ జి లక్ష్మ ణరావు , వి ఎస్ కృష్ణ కళాశాల అధ్యాపకులు జగ్గారావు , కైట్స్ కళాశాల కరస్పాండెంట్ రెడ్డి చిరంజీవి , మాజీ సర్పంచ్ రెడ్డి అప్పలనాయుడు , ఎమ్ రామునాయుడు , కైట్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆడారి అప్పలనాయుడు , జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ ఆడారి సన్యాసిరావు, డైరెక్టర్లు వి ప్రసాద్, ఎస్ నాగేశ్వరరావు, ఏ శంకరరావు, కళాశాల అధ్యాపకలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణ కోసమే కుంగ్ ఫూ - ఎమ్మెల్యే పర్వత



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్దానిక శ్రీ సత్యదేవ జూనియర్ కళాశాల నందు న్యూ మాంక్స్-కుంగ్ ఫూ ఆద్వర్యంలో బెల్ట్ టెస్ట్ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ గౌతమి స్కూల్ విద్యార్థులు,శీ హర్ష స్కూల్ విద్యార్థులు,గ్రీన్ ఫుడ్ స్కూల్ విద్యార్థులు,సాయి స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్,గ్రాండ్ మాస్టారు ఎం.ఎస్.రవికుమార్,ఇండియా చీఫ్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్ రాజు,కుంగ్ ఫూ ప్రెసిడెంట్ సిహెచ్ చక్రపాణి,ఏపి చీఫ్ ఇన్స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ ప్రభు విచ్చేసారు. న్యూ మాంక్స్-కుంగ్ ఫూ ఆద్వర్యంలో బెల్ట్ టెస్ట్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్ చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికేట్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్వత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కుంగ్ ఫూ క్రీడలు ఆత్మ రక్షణకు చాలా ఉపయోగపడుతుందని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన ఆర్.వెంకటేష్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో స్దానిక వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### విద్యతోనే ఆర్థిక, సామాజిక స్థితి మార్పు

శ్రీకాకుళం: విద్యతోనే కుటుంబాల ఆర్థిక, సామాజిక స్థితి మార్పు చెందుతుందని శ్రీకాకుళం శాసన సభ్యులు ధర్మాన ప్రసాదరావు అన్నారు. ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల సిల్వర్ జుబిలీ ఆడిటోరియంలో జగనన్న వసతి దీవెన కార్యక్రమం సోమ వారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్మాన ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసాద రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి మంచి రాజనీతిజ్ఞుడు అన్నారు. పిల్లల చదువుకు తల్లి పడినంత తపన ఇంకొకరికి ఉండదని, దానిని గ్రహించిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. అందుకే తల్లి ఖాతాల్లో నగదు జమ చేస్తున్నారని చెప్పారు. కుటుంబాలకు ఆర్థిక, సామాజిక స్థితి నుండి మార్పుకు విద్య ప్రధానం అన్నారు. విద్య ద్వారానే పేద కుటుంబాలను మార్చగలమని పేర్కొన్నారు. పాదయాత్రలో ఇచ్చిన మాట అనుగుణంగా ముఖ్యమంత్రి అనేక పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. విద్యకు దూరం కారాదని అమ్మ ఒడి క్రింద రూ.15 వేలను ఒకటవ తరగతి నుండి 12వ తరగతి విద్యార్థులకు అందజేసారని అన్నారు. గతంలో ఎన్నికల ముందు వివిధ పథకాలు పేరుతో నగదు పంపిణీ చేసారని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ప్రసక్తి లేకుండా కేవలం సంక్షేమం దృష్టితో కార్యక్రమాలను అమలు చేస్తున్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. చిన్నారుల భవిష్యత్తు పట్ల ప్రేమ, బాధ్యత గల వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ప్రజల పట్ల బాధ్యతతో ఉన్నారని, క్లీన్ గవర్నమెంట్ ను అందిస్తున్నారని చెప్పారు. గతంలో వ్యవస్థలను అవినీతిమయం చేయడం జరిగిందని పేర్కొంటూ అవినీతిని రూపుమాపుటకు ముఖ్య మంత్రి పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారని అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం ప్రజల వెనుక ఉందని, ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను అందుకుంటూ ఉన్నత స్థానాలకు వెళ్ళాలని ఆయన ఆకాంక్షించారు.

# ప్రపంచ సాహిత్యంలో 'తెలుగు' స్థానం ఎక్కడ?

### - సాహిత్యసభలో తెలుగు అకాడెమీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతి ఆవేదన

### - ఘనంగా డా. చెల్లప్ప 'దక్షిణాయనం', డా. సూర్యకిరవంగల్' పుస్తకావిష్కరణ సభ




విశాఖపట్నం: ప్రపంచ సాహిత్యంలో తెలుగు సాహిత్యానికి సముచిత స్థానం దక్కలేదని తెలుగు అకాడెమీ ఛైర్ పర్సన్ డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతి ఆవేదన వ్యక్తం చేశారు. నవసాహితి ఆంధ్రప్రదేశ్ ఛాప్టర్ ఆధ్వర్యాన సోమవారం సాయంత్రం విశాఖ పౌరగ్రంధాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రిన్స్‌పల్ సెక్రెటరీగా సేవలందించిన విశ్రాంత ఐ.ఎ.ఎస్. అధికారి, తెలంగాణ రాష్ట్ర గిరిజన అధ్యయన కేంద్రం ఛైర్మన్ డాక్టర్ ఎస్. చెల్లప్ప తెలుగు కవితా సంపుటి 'దక్షిణాయనం' అంతర్జాతీయ వైద్యప్రముఖులు డాక్టర్ కూటికుప్పల సూర్యారావు తెలుగులో రాసిన 'సూర్య కిరణాలు' తమిళ అనువాదం 'సూర్య కిరవంగల్' పుస్తకావిష్కరణ లక్ష్మీపార్వతి చేతులమీదుగా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆమె స్పందిస్తూ... ప్రపంచ సాహిత్యంలో తెలుగు భాష స్థానం ఎక్కడ అని ప్రశ్నించుకుంటే ఎప్పుడో 14వ శతాబ్దంలో మహాకవి 'వేమన' శతకం పద్యాలను బ్రిటిషర్ల పాలనలో కడప కలెక్టర్‌గా పనిచేసిన సర్ సి.పి. బ్రౌన్ అనువాదం మినహా తెలుగు సాహిత్యం భూతద్దంపెట్టి వెతికినా దొరక్కపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో ప్రాచీన చరిత్ర ఉన్న తెలుగు భాషలో వేమనకు ముందు-తర్వాత అంతటి స్థాయి సాహిత్యం వెలువడ లేదా? అని ప్రశ్నించుకుంటే ఎన్నో అద్భుత కావ్యాలు, ప్రబంధాలు మనకున్నాయి. కానీ ఈ లోపం ఎక్కడ ఉంది అంటే భాషల మధ్య వారధిగా వ్యవహరించే అనువాద ప్రక్రియ ఆ స్థాయిలో లేకపోవడం ఒక ప్రధాన లోపంగా ఆమె పేర్కొన్నారు. మూల భాషలోని కవి హృదయాన్ని, కవితాత్మను అచ్చంగా ఆంగ్లంలోకి ఆవిష్కరంచగలిగే జాతీయ స్థాయి ప్రక్రియ జరగాల్సిన ఆవశ్యకతను ఆమె ప్రస్తావించారు.

డాక్టర్ చెల్లప్ప స్పందిస్తూ తాను కడప కలెక్టర్‌గా పనిచేస్తున్నరోజుల్లో తనకు తెలుగు నేర్చుకోవాలన్న ఆశ, ఆసక్తి పుట్టించింది స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు అని సగర్వంగా చెప్పగలను అన్నారు. సూర్యకిరణాలు కవి డాక్టర్ కూటికుప్పల మనోభావం ప్రతి పద్యంలోనూ ప్రస్ఫుటంగా తెలుస్తుందన్నారు. తమిళ మహాకవి తిరువన్నూర్‌తో సూర్యారావు కవిని పోల్చారు. బైబిల్‌లో ప్రేమ గురిచి ఒక చాప్టర్ ఉంది. ఒక వ్యక్తి హృదయంలో ప్రేమ లేకపోతే అతను ఎడారి చెట్టుతో సమానమన్నారు. ఉత్తర ప్రదేశ్‌లో శాస్త్రి పేరుతో చాలమంది ఉంటారు, వారు విశ్వవిద్యాలయం పట్టా పొందినవారే తప్ప కులం పేరుతో ప్రసిద్ధులైన వారు కాదన్నారు. డాక్టర్ కూటికుప్పల సూర్యారావు స్పందిస్తూ తెలుగు అకాడెమీ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి అధికారిక పర్యటన, సభ విశాఖలో పాల్గొనడం చరిత్రలో ఒక సువర్ణాధ్యాయంగా అభివర్ణించారు. తన కలం నుంచి జాలువారిన 'సూర్యకిరణాలు' తమిళంలో అనవదించి ఇతర దక్షిణాది భాషల్లోకి తన భావాలను పయనింపస్తున్న అనువాదకులు, ద్రవిడ విశ్వవిద్యాలయం సీనియర్ పరిశోధకులు డాక్టర్ పి. ముని స్వామి అభినందనీయులన్నారు. తెలుగు-మళయాళ సాహిత్యాల మధ్య వారధి కేంద్ర సాహిత్య అకాడెమీ పురస్కార గ్రహీత ఎల్‌ఆర్ స్వామి తన అధ్యక్షోపన్యాసంలో సూర్య కిరణాలు శతక సాహిత్య లక్షణాలున్న పుస్తకమని శ్లాఘించారు.. శతక సాహిత్యాన్ని పద్యంగా భావించడం వల్లనేమో పద్యం తెలుగువారి సొత్తు అనే నానుడి ఉంది కానీ శతకాలు తమిళంలో, మళయాలళ:లో కూడా ఉన్నాయని స్పష్టంచేశారు.

రెండు భాషలు తెలిసినంత మాత్రాన మంచి అనువాదాలు చేయలేరు. మూల భాషతో జీవన సంబంధం ఉండాలి. అనువాదం అనేది పుస్తకం ఆయుష్షును పెంచుతుంది. అనువాదాల ద్వారా భారతీయ సంస్కృతి విస్తరిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆదాయ పన్నుల శాఖ అదనపు కమిషనర్ బండి రామకృష్ణ,డాక్టర్ పి. ముని స్వామి ఈ భలో మాట్లాడారు. శిరేల సన్యాసిరావు ఆహ్వానం పలికారు. శ్రీనివాసరావు ఆలపించిన సూర్యకిరణాలు జనరంజకంగా ఉన్నాయి. విశేష సంఖ్యలో హాజరైన సాహితీ ప్రియులతో పౌరగ్రంధాలయ ప్రాంగణం కిటకిటలాడింది.

# నూకాంబికాను దర్శించుకున్న టీటీడీ విజిలెన్స్ అధికారి



అనకాపల్లి : ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబిక అమ్మవారి ని సోమవారం తిరుమల తిరుపతి దేవస్థానం విజిలెన్స్ అండ్ ఎక్సురిమెంట్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ గోపి జెట్టి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన వీరికి ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాదాన్ని అమ్మవారి చిత్రపటానికి అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ టి. అన్నపూర్ణ. టౌన్ సిఐ లంక భాస్కర్ రావు. రూరల్ ఎస్ఐ రామ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు మీదనుంచి పడిన గిరిజనుడు

అనంతగిరి : చెట్టు నుండి పడిన గిరిజనుడు సొంటి రి మిల్లు, లక్ష్మీపురం గ్రామం, అనంతగిరి పంచాయతీ వయసు 45 సంవత్సరాలు మెరుగైన చికిత్స కోసం కేజీహెచ్ కు తరలింపు ఎడమ చెయ్యి, దంతాలు పూర్తిగా దెబ్బతిన్నాయి.

# వెంకన్న కళ్యాణోత్సవాలు ప్రారంభం

## సర్వవాహనంపై స్వామివారు

యానాం : యానాం భూసమేత శ్రీ మెకటేశ్వరుని కళ్యాణోత్సవాలు సంప్రదాయరీతిలో సోమవారం ప్రారంభమయ్యాయి. అనువంశిక ఉత్సవదారులు బెజవాడవారి కుటుంబ సభ్యుల అధ్వర్యంలో శ్రీవారిని పెండ్లికుమారుడుగా వేదమంత్రాల నడుమ అర్చకులు పెద్దింటి రామానుజాచార్యులు, రఘురామ వినోద్, లక్ష్మణా చార్యులు తయారు చేశారు. అనంతరం శ్రీవారి కళ్యాణోత్సవాలకు రాట ముహూర్తం చేశారు. అలాగే విశ్వకేన పూజ,పుణ్యాహవచనం, అష్టదిక్పాలకపూజ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో బెజవాడ బాపన్నాయుడు కుటుంబ సభ్యులతో పాటు ఆలయ కమిటీ ప్రతినిదులు కాపగంటి ఉమా శంకర్. ఆకుల నాగేశ్వరరావు, కాదా వెంకటేశ్వరరావు, కొంకిపూడి గాంధీ, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలను అచరించారు. కళ్యాణోత్సవాలలో భాగంగా మొదటి రోజు బెజవాడ బాప న్ననాయుడు ఉత్సవదారులుగా ఉన్న సర్వవాహనంపై స్వామివారు ఊరేగారు. గరగ నృత్యాలు, కోలాటం, గారడి,సినీ సంగీత విభావరి ఏర్పాటు చేశారు.

# శీకువానిపాలెం గ్రామంలో నవ వధువుఆత్మహత్య



గాజువాక: కోటి ఆశలతో భర్తతో కలిసి కొత్త జీవితంలోకి అడుగు పెట్టిన నవ వధువు నాలుగు నెలలకే ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గాజువాక పెదంగంట్యాడలో సోమవారం చోటు చేసుకుంది. వివరాలు ప్రకారం..... నాలుగు నెలల క్రిందట గాజువాకకు చెందిన గౌతమ్ అనే వ్యక్తికి యలమంచిలికి చెందిన ప్రియ ప్రేమ వివాహం జరిగింది.అయితే గౌతమ్ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తుండగా, ప్రియ బ్యుటీషియన్ గా చేస్తుంది , రాత్రీ భర్త భార్యకు మద్య చిన్నపాటి వాగ్వదం జరిగింది. దీంతో మనస్తాపానికి గురైన ప్రియ క్షణికా ఆవేశంలో ఆత్మహత్యకు పాల్పడింది. అయితే స్థానికుల సమాచారం మెరుకు సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కె జి హెచ్ కి తరలించారు. భర్త గౌతమ్ ను అదుపులోకి తీసుకొనీ దర్యాప్తు చేస్తున్నట్లు న్యూపోర్ట్ పోలీసులు తెలిపారు.

# పెదయాతపాలెంలో గ్రామవాలంటీర్లకు సెల్‌ఫోన్లు పంపిణీ



సబ్బవరం : మండలంలోని ఆరిపాక పంచా యతీ పరిధిలోని పెదయాతపాలెం గ్రామంలో ఆరుగురు గ్రామ వాలంటీర్లకు ప్రభుత్వం మంజూరు చేసిన సెల్ఫోన్లను సోమవారం పంపిణీ చేశారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా పీఏసీఎస్ వైస్ చైర్మన్ బొడ్డేటి మహా లక్ష్మి నాయుడు వైసిపి నేత శరగడం రాము పాల్గొని గ్రామ వాలంటరీలకు సెల్‌ఫోన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకా లను అవినీతికి తావు లేకుండా లబ్ధిదారు లకు అందించాలని, సేవా దృక్పథంతో పని చేయాలని సూచించారు ఈ కార్య క్రమంలో మాజీ ఎంపిటిసి శరగడం అప్పల నాయుడు సెక్రటరీ దుర్గాప్రసాద్, అడారి వెంకీ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది నాటికి పేదలందరికి అందించే ఇళ్ల స్థలాల పరిశీలన



పెద్దాపురం : నవరత్నాల లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలందరికీ ఇల్లు ఉగాది నాటికి ఇంటి స్థలాలు అందించి, ఇంటిని నిర్మించే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెద్దాపురం పట్టణం ఎమ్.ఆర్ కళాశాల సమీపంలో ఉన్న 5.50 ఎకరాల భూమి లేఅవుట్ ను నవరత్నాల స్పెషల్ కమిషనర్ హరి నారాయణ ఐ.ఎ..ఎస్, జిల్లా జాయింట్ కలెక్టర్ లక్ష్మీ శతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ ఎస్.మల్లిబాబు ఐదు ఎకరాల 50 సెంట్ల స్థలం,718 మంది లబ్దిదారులకు 736 ఫ్లాట్స్, 23 బ్లాక్ చేసామని మొత్తం మండలంలో జి.రాగంపేట,తాటిపర్తి, గుడివాడ ,పులిమేరు, సిరివాడ గ్రామాలకు చెందిన 718 మంది లబ్ధిదారులకు ఈ స్థలాన్ని కేటాయించామని కమిషనర్ కు తెలియజేశారు. అనంతరం లబ్దిదారులతో కమిషనర్ మాట్లాడుతూ గ్రామం నుంచి ఇక్కడకు వచ్చి నివాసం ఉండటానికి మీకు అంగీకారమేనా అని అడిగారు,అందుకు లబ్ధిదారులు అంగీకారమే అని లబ్ధిదారులు తెలిపారు. ఇళ్ల స్థలాలకు సంబంధించి గ్రామంలో అధికారులు వచ్చి గ్రామ సభలు నిర్వహించారా అని ప్రశ్నించగా, నిర్వ హించారని, మా అంగీకార పత్రాన్ని కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం సర్వే అధికారుల భూ లేఅవుట్ మ్యాప్ ను పరిశీలించారు. ఈ పరిశీలనలో రాజమండ్రి సబ్ కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, పెద్దాపురం తహసిల్దార్ బి.శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ జి.శేఖర్, డివిజనల్ సర్వే అధికారిణి జోషీలా,మండల సర్వే అధికారి మరియు గ్రామ సచివాలయం సిబ్బంది, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 1/70 చట్టానికి విరుద్ధముగా అక్రమ కట్టడాలు నిలిపివేయాలి

## అనంతగిరి మండల తహసీల్దార్ వెంకట వరప్రసాద్‌కు వినతి పత్రం అందజేసిన అనంతగిరి జేఏసీ



1/70 చట్టానికి వ్యతిరేకంగా గిరిజనేతరడు అక్రమ కట్టడాలు నిలిపివేయాలని కోరుతూ అనంతగిరి మండల తహసీల్దార్ వెంకట వరప్రసాద్ కు వినతి పత్రం ఇస్తున్న జేఏసీ నాయకులు

అనంతగిరి : అనంతగిరి మండల కేంద్రంలో గల బొడ్డ చెట్టు కోలనీసర్వే నెంబరు 26 -1-a నందు గల భూమి య 070 సెంట్లు ని ,గిరిజనేతరులు అయినా లుక్ బాబు తండ్రి ఇజ్రాయిల్ 1/70 చట్టానికి విరుద్ధముగా తన పేరుమీద అ రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది.

అక్రమ కట్టడాలు చేపడుతుండగా దీనిపై జేఏసి వివరణ కోరగా నా వద్ద అన్ని రకముల ఆధారాలు ఉన్నాయని సదరు ఆసామి తెలియజేస్తున్నాడు మండలంలో జరుగుతున్న అక్రమ కట్టడాలు నిలిపివేయాలని చట్టప్రకారం ఎల్ టి ఆర్ కేసు నమోదు చేయాలని గిరిజనేతరడకు రిజిస్ట్రేషన్ చేయడంలో అతనికి సహకరించిన అధికారులపై చట్టపరంగా క్రిమినల్ కేసులు పెట్టాలని ఆదివాసి ఐక్య కార్యాచరణ కమిటీ కోరుతూ అనంతగిరి మండల తహసీల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని పత్రికలకు తెలిపారు.

# దళితులపై దాడులు సరికాదు

**యంపీ నందిగాం సురేష్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం**

**జగన్ మోహన్ రెడ్డి అమరావతి గురించి తక్కువ చేసి ఎప్పుడు మాట్లాడలేదు**

**బాబు శాశ్వత భావనలు కట్టి ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదు**

**అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేయాలనేది జగన్ మోహన్ రెడ్డి లక్ష్యం**

**మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్, మంత్రులు**



సీతమ్మధారః విజయనగరం ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి కార్యక్రమానికి విచ్చేసిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి మేకతోటి సుచరిత, మహిళా సంక్షేమం శాఖ మంత్రి తానేటి వనితలకు మంత్రి అవంతి సీతమ్మదార ఇంటి వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి అవంతి శ్రీనివాసరావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అమరావతి గురించి తక్కువ చేసి ఎప్పుడు మాట్లాడలేదు. గతంలో శాశ్వత భవనాలు కట్టి ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదు దళితులుపై దాడి చేయటం సరికాదు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేయాలనేది జగన్ మోహన్ రెడ్డి లక్ష్యం అని అన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పినిపే విశ్వ్రూప్ మాట్లాడుతూ నవరత్న పథకాల ప్రతీ పేదవారికి అండగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ఉమ్మడి పాలనలో ఉత్తరాంధ్ర చాలా వెనుకబడిందని, మూడు రాజధానుల రాష్టం ఏర్పడిన తర్వాత దేశంలోనే నెంబర్ వన్‌గా అభివృద్ధి చెందుతుందన్నారు.

హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి మేకతోటి సుచరిత మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై లైంగిక నేరాలకు పాల్పడిన వారిపై కేసు నమోదైన తర్వాత 14 రోజుల్లో విచారణ పూర్తి చేసి 21 రోజుల్లో శిక్ష పడేలా దిశ చట్టాన్ని ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ప్రజల ముందుకు తీసుకొచ్చారని చెప్పారు. సామాజిక మాధ్యమాలు ఫోన్లలో మహిళలలు, చిన్నారులపై క్రూరమైన నేరాలకు పాల్పడితే ఉరిశిక్ష విధించేలా చేశారన్నారు. చట్టమంటే భద్రత, భయం రెండు కలిగి ఉండాలని, ఇప్పుడున్న పరిస్థితుల్లో మార్పులు తెచ్చేందుకు సి.ఎం జగన్ గొప్ప చట్టం మహిళల కోసం తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ యంపీ ఎంవివి సత్యనారాయణ, ఎస్.సి మరియు బి.సి సామాజిక వర్గ నాయకులు పాల్గొన్నారు.



మంత్రి అవంతి నివాసంలో తోటి మంత్రులను సన్మానిస్తున్న దృశ్యం

# డయల్ యువర్ కలెక్టరుకు 21 వినతులు

శ్రీకాకుళం: డయల్ యువర్ కార్యక్రమంనకు 21 మంది ఫోన్ చేసి తమ సమస్యలను తెలియజేసారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో డయల్ యువర్ కార్యక్రమంను జిల్లారెవిన్యూ అదికారి బలివాడ దయానిధి నిర్వహించారు. జలుమూరు మండలం కోన సింహాద్రిపేట నుండి బి. అప్పలనాయుడు ఫోన్ చేసి తమ గ్రామంలో గల చెరువు ఆక్రమణకు గురయినదని, ఆక్రమణలు తొలగించి చెరువును పునరుద్ధరించాలని కోరారు. శ్రీకాకుళం పట్టణం బలగ నుండి ఎం. రవిశంకర్ తమ వార్డులో వీధిలైట్లు వెలుగుట లేదని, వీధిలైట్లు లేకపోవుట వలన ప్రజలు చాలాయిబ్బందులు పడుతున్నారని కావున వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఫోన్ చేసి కోరారు.

# సిఏఏను రద్దు చేసి ఎపిఆర్, ఎన్నార్సీలను అపాలి

## లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వాదులు

యానాం : సిఏఏను రదు చేసి ఎస్పీ ఆర్, ఎన్నార్బీలను అపాలని లైకిక రాజ్యంగ పరిరక్షణ వాదులు అన్నారు. స్థానిక బుద్ధపార్కులో దాట దేవదానం రాజు అధ్యక్షతన లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వాదులు సమావేశయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాటాడుతు ఈ చట్టాలు లౌకికత్వనిక వ్యతిరేకంగా పౌరులకు ఇబ్బందుకు కలిచించేవిదంగా ఉన్నందున దేశవ్యాప్తంగా పెద్ద దుమారం రేగిందన్నారు.ఈ సందర్భంగా వాక్తలు మాటాడారు. వెయ్యిరుపాయల నోటు రద్దు వలన ఏవిధంగా సామాన్యులు హింసకుగురై కొంతమంది మరణించారో అదేవిదం గా సిఏఏ చట్టం వలన సామాన్యులు, బడుగా బలహీన వరాల తీవ్రంగా నష్టపోతారని అన్నారు. తక్షనం సిఏఏను రద్దు చేసి ఎన్పో ఆర్, ఎన్నార్సీలను ఆపాలి వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రతినిధులు కెవివి, సత్యనారాయణ, పి.విషుమూర్తి పాల్గొన్నారు.



విశాఖపట్నం విమానాశ్రయం లో రాజ్యసభ ఎంపీ వి.విజయసాయిరెడ్డి వైసీపీ శ్రేణులతో కలసి వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


**IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, AT : BHIMUNIPATNAM**

**O.S.293/2019**

**Between :**
**Gummadi Srinivas ...Plaintiff**
**And**
**Bheri Khali Prasada Rao @ Khali Prasad ...Defendant**

**SUMMONS**

**To,**
**The Defendant :**
**Bheri Khali Prasada Rao @ Khali Prasad,**
**S/o. Late Jagannadha Rao, Ex. Army Employee,**
**R/at. D.No. 1474, Rajula Alamanda Village,**
**near patha Ramulavari Kovila, Jami Mandalam,**
**Vizianagaram District. Old Adress : D.No.30-6-28,**
**Vadacheepuripalli Village, Paravada Mandalam,**
**Visakhapatnam District.**

Please take notice that the above named plaintiff has instituted the above suit against both of you for recovery of suit amount and with subsequent interest and costs, other relief's and the suit stands posted to **02-03-2020** for your appearance. Therefore you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **02-03-2020 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

**(By Order of the Hon'ble Court)**

**T. BHUJANGA RAO**
**Advocate,**
**Visakhapatnam.**
**Cell: 9848311569**

**IN THE HONOURABLE COURT OF THE SC & ST CUM XI ADDITIONAL DISTRICT JUDGE: VISAKHAPATNAM**

**O.S. 146 of 2010**

**Between**
**Preddy Nagendra Rao ...Plaintiff**
**And**
**Bandi Lakshmana Rao & others ...Defendants**

**NOTICE**

**To**
**11 : Bandi Lakshmana Rao son of late Venkata Reddy, Hindu, 50 years, D.No.15-183, F- Block, Lakshminagar, Gopalapatnam, Visakhapatnam - 27.**
**12 : Tadi Satya Sai Baba son of Sambasiva Rao, Hindu, 30 years, D.No.15-183, Baji Junction, Gopalapatnam Visakhapatnam.**
**13 : Siriyogi Parvathi W/o.Venkata Ramana, Hindu, 40 years, D.No.5-88-1, Krishna Nagar, Vepagunta, Pendurthy, Visakhapatnam.**
**15 : Yerrabala Simhachalam son of Nagaiah, Hindu, 40 years, R/o.D.No.15-205, F Block, Lakshminagar, Gopalapatnam, Visakhapatnam-27**
**16 : Kotla Vanaja Kumari wife of Krishna Rao, Hindu, 40 years, Kanithi Road, Gajuwaka, Visakhapatnam.**
**21 : Bogineni Subba Rao Chowdary son of Chandraiah, Hindu, 43 years, r/at D.No.58-15/92/6 N.A.D.Post Santhinagar, Visakhapatnam - 9.**
**22 : Tadi Mangaram, son of Veerabhadra Rao, Hindu, 20 years, near DAV School D.No.58-22-34 Butchirajupalem, Visakhapatnam.**

Please take notice that the above named plaintifs has filed the above case against you and the same is posted to **16-3-2020** for your appearance and directed you to appear before the Honourable court on **16-3-2020 at 10.30 AM** in person or duly authorised by an Advocate in order to give explanation in the above case failing which the matter will be decided, exparte.

**Golagana Apparao**
**Advocate**
**Gopalapatnam**
**Visakhapatnam 530 027**
**Cell: 9490132232**


# ఉన్నత విద్యను అందుకునేందుకే వసతి దీవెన

శ్రీకాకుళం: విద్యతోనే కుటుంబాల ఆర్థిక, సామాజిక స్థితి మార్పు చెందుతుందని శ్రీకాకుళం శాసన సభ్యులు ధర్మాన ప్రసాదరావు అన్నారు. ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల సిల్వర్ జుబిలీ ఆడిటోరియంలో జగనన్న వసతి దీవెన కార్యక్రమం సోమ వారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్మాన ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసాద రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి మంచి రాజనీతిజ్ఞుడు అన్నారు. పాదయాత్రలో ఇచ్చిన మాట అనుగుణంగా ముఖ్యమంత్రి అనేక పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. చిన్నారుల భవిష్యత్తు పట్ల ప్రేమ, బాధ్యత గల వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అన్నారు.

జగనన్న వసతి దీవెన నియోజకవర్గ ఇన్ ఛార్జ్ అధికారి మరియు ఆర్డీవో ఎం.వి.రమణ మాట్లాడుతూ జగనన్న దీవెన కార్యక్రమం పండుగ వాతావరణంలో జరుగుతుందన్నారు. లబ్ధిదారులకు జగనన్న దీవెన కార్డులు పంపిణీ జరుగుతుందని తెలిపారు. రానున్న పరీక్షలలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని కోరారు.

ప్రముఖ వైద్యులు దానేటి శ్రీధర్ మాట్లాడుతూ మీ చేతుల్లోనే మీ భవిష్యత్తు ఉందని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. దానిని నిజం చేయుటకు ముఖ్యమంత్రి జగనన్న కృషి చేస్తున్నారని చెప్పారు. కుటుంబాలకు అండగా మీరు ఉండాలని కోరారు.

# జగనన్న దీవెన వసతి దీవెన ప్రారంభించిన

## అరకులోయ శాసన సభ్యులు చెట్టి ఫాల్గుణ



జగనన్న దీవెన వసతి దీవెన కార్యక్రమంలో భాగంగా కొత్తూరు గ్రామానికి చెందిన కిలో తులసికి జెవిడి కార్డును అందజేస్తున్న అరకులోయ శాసన సభ్యులు చెట్టి ఫాల్గుణ

అనంతగిరి : అరకు ప్రభుత్వ డిగ్రీకళాశాలలో సోమవారం అరకులోయ, శాసన సభ్యులు చెట్టి ఫాల్గుణ "జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన" పథకం ప్రారంభించి, విద్యార్థులకు జె.వి.డి కార్డులు పంపిణి చేశారు.గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అనంతగిరి మండలానికి చెందిన 100 మంది విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి అరకు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ మరియు పాడేరు సబ్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి యు.కూర్మారావు, ఏటిడబ్ల్యు సూర్యనారాయణ పాల్గొన్నారు.

# సామాజిక విషానికి విరుగుడు సాహిత్యమే



రాజాం : సమాజంలో నేటి విషపూరిత భావజాలానికి విరుగుడు సాహిత్యమేనని ఆంధ్రప్రదేశ్ శాసనసభ పూర్వ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు.సమాజ హితాన్ని చేకూర్చే రచనలు కవులు, రచయితలు చేయాలని ఆయన కోరారు.ఆదివారం శ్రీకాకుళం జిల్లా రాజాంలోని శ్రీవిద్యానికేతన్ పాఠశాలలో రాజాంరచయితలవేదిక ఐదవవార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కులమత భేదాల విజృంభణ వలనే పూర్వం ఎన్నో రాజ్యాలు కూలిపోయాయని, వాటికి అతీతంగా జాతీయ, అంతర్జాతీయ దృక్పథంతో రచనలు చేయాలని కోరారు. తెలుగు అక్షరాలు నేర్వని తరాన్ని తయారుచేసే పరిస్థితులు నేడు నెలకొన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.శ్రీకాకుళం జిల్లా లోనే తెలుగుభాష విరివిగా వాడుతుండడాన్ని తాను గమనించానన్నారు. ఉత్తరాంధ్రలోని ప్రాచీన కవులపై చర్చాగోష్ఠులు జరిపి ఆ సాహి త్యాన్ని వెలుగులోకి తేవాలని రాజాం రచయితలను కోరారు. ఈ సమావేశంలో రాజాంరచయితలు రచించిన వ్యాసాల సంకలనం 'సాహితీ సౌరభాలను' బుద్ధప్రసాద్ ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి పూర్వ సంచాలకులు దీర్ఘాసి విజయభాస్కర్ పుస్తకాన్ని పరిచయంచేస్తూ కళింగ సీమనుండి ఇంత అద్భుత వ్యాససంకలనం రావడం ఆశ్చర్య పరిచిందని అన్నారు. కళింగసీమ సుసంపన్నమైన, స్వయం పోషకమైన ప్రాంతం అని కొనియాడారు.ఈ సందర్భంగా పద్మశ్రీ యడ్లగోపాలరావును రాజాంరచయితల తరపున బుద్ధప్రసాద్ సన్మానించారు.రాజాం రచయితల వేదిక నిర్వాహకుడు గారరంగనాథం అధ్యక్షతన జరిగిన సభలో పిళ్ళాతిరుపతిరావు, ఒమ్మి రమణమూర్తి, గార సీతారత్నం,ఆల్తి మోహనరావు,కుదమ తిరుమలరావు .వైద్యులు గారరవిప్రసాద్, సూర్యశైలజ, రచయిత భావశ్రీ, బమ్మిడి సుబ్బారావు,గురుగుబెల్లి జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

## చెస్ గ్రాండ్ మాస్టర్ ప్రత్యూషనకు సన్మానం



నర్సీపట్నం : చందరంగం పోటీలో విజేతగా నిలిచిన గ్రాండ్ మాస్టర్ ప్రత్యూషను సోమవారం నర్సీపట్నం బాలికల గురుకుల పాఠశాల సిబ్బంది విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశారద మాట్లాడుతూ నర్సీపట్నంకి కీర్తి ప్రతిష్ట తీసుకువచ్చిన ప్రత్యూష పేరు చిరస్థాయిగా నిలుస్తుందని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త వెలగా నారాయణరావు, స్కేటింగ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# 14 లక్షల వ్యయంతో రహదారి నిర్మాణానికి శంకుస్థాపన



కంచరపాలెం : జీవీఎంసీ 40వ వార్డు పరిధి నరేంద్ర నగర్ వద్ద 14 లక్షల వ్యయంతో చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులకు సం బందించి వైసీపీ వార్డు అద్యక్షుడు గజ్జు వెంకట రెడ్డి సోమవారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో నెరవేరని నరేంద్రనగర్ సిసి రోడ్లు డ్రైనేజీ కాలవ పనులు అధి కారం లోకి వచ్చిన ఎనిమిది నెలలో వైసీపీ ప్రభుత్వం చేపట్టిందన్నారు. కార్యక్రమంలో వైసీపి నాయకులు మైనారిటీ నాయకులు షేక్ బాబ్జి, బి.సి.సెల్ అద్యక్షులు రామరావు , ఎస్సి సెల్ అద్యక్షులు భాను, రమణాజీ, నబీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానికేతర్లుకేనా ఉద్యోగాలు, స్థానికులకు ఉద్యోగాలు లేవా?

## నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని వైసీపీ నేతలు ఆందోళన



సబ్బవరం : జాతీయ దామోదర సంజీవయ్య లా యూనివర్సిటీలో స్థానికేతర్లుకేనా ఉద్యోగాలు స్థానికులకు ఉద్యోగాలు లేవా ? అని సబ్బవరం మండలం వైసీపీ నేతలు ఆందోళన చేశారు. సబ్బవరం మండలంలోని గొటివాడ దరి ఉన్న జాతీయ దామోదర సంజీవయ్య లా యూనివర్సిటీ గేట్ బైయట విశాఖ జిల్లా వై ఎస్ ఆర్ సి పి బీసీ సెల్ అధ్యక్షులు కొటాన రాము ఆధ్వర్యంలో వైసీపీ నేతలు గేట్ బయట కూర్చొని ఆందోళన చేశారు వీసి నిరంకుశత్వం విడనాడాలని బిసి డౌన్ డౌన్ అని వినోదాలు చేస్తూ ఆందోళన చేశారు ఈ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు కల్పిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. డిఎస్ఎన్ఎల్యు లో స్థానికేతరులు ఉద్యోగాలు చేస్తున్నారని విస్మరించారని ఆందోళన చెందారు యూనివర్సిటీ అధికారులు వైసీపీ నేతలు దగ్గరకు వచ్చి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి ప్రతినిధి వనం అచ్చెన్నాయుడు మాజీ ఎంపీపీ గొర్లి ఉమామహేశ్వరరావు ,సబ్బవరపు ముత్యాలనాయుడు ,సబ్బవరపు నారాయణమూర్తి గొర్లి అచ్చెన్నాయుడు కోటానఅవెంకటరమణ ,వడ్డాది అప్పలరాజు, సాలాపు వెంకటేశ్వరరావు కాపుశెట్టి శేషు, కర్రి బాబు, ఫల్లా కృష్ణ ,మండల సముద్రం ధనమిరెడ్డి శ్రీనివాసరావు ,శరగడం రాము, అప్పలనాయుడు ,బొడ్డేటి మహాలక్ష్మి నాయుడు, సబ్బవరపు నాగభూషణం బైలపూడి దేవుడుబాబు ,సబ్బవరపు సత్యనారాయణ ,గొర్లి అప్పారావు, బి పద్మ వైసీపీ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# స్పందనలో పబ్లిక్ గ్రీవెన్స్ డే కార్యక్రమం



యానాం : జిల్లా పోలీస్ కార్యాలయం నందు తూర్పు గోదావరి జిల్లా ఎస్పి అద్నాన్ నయం అస్మి స్పందన కార్యక్రమంలో భాగంగా పబ్లిక్ గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి జిల్లా లోని అన్ని డివిజన్ ల నుండి అర్జిదారులు వచ్చి తమ అర్జీలను ఎస్పికి సమర్పించి తమ సమస్యలను తెలియపరచగా, ఎస్.పి. వారి సమస్యలను అవగాహన చేసుకుని సంబంధిత పోలీసు అధికారు లుతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఫిర్యాది దారుల సమక్షంలో మాట్లాడి వారి సమస్య లను సంబంధిత అధికారులకు తెలియపరచి, వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా ఫిర్యాది దారులకు సత్వర న్యాయం అందించవలసినదిగా ఆదేశించారు. ఈ స్పందన గ్రీవెన్స్ సెల్ కు వచ్చే ఫిర్యాదుల పై తీసుకున్న చర్యల పై కూడా తనకు ఎప్పటికప్పుడు నివేదిక అందించవలసిందిగా సంబంధిత అధికారులను ఎస్.పి. గారు ఆదేశించారు. సోమవారం మొత్తం మీద కుటుంబ తగాదాలు - 20, ఆస్థి తగాదాలు - 43 మరియు ఇతర కారణాలతో - 56 మొత్తం 119 మంది ఫిర్యాది దారులు స్పందన పబ్లిక్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో వారి ఫిర్యాదులు ను ఇవ్వటం జరిగింది. జిల్లా పోలీసు కార్యలయముకు 110 ఫిర్యా దులు, సబ్ డివిజన్లకు 9 ఫిర్యాదులు రావటం జరిగింది. వచ్చే సోమవారం ఈ కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని ఎస్పి తెలియపరిచినారు.

## జగనన్న వసతి దీవెన-విద్యా దీవెన ద్వారా

# జిల్లాలో లక్షా20 వేల మంది విద్యార్థులకు ఆర్థిక సహకారం అందుతుంది

### కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీతా విశ్వనాథ్



పెద్దాపురం : జగనన్న వసతి దీవెన-విద్యా దీవెన ద్వారా జిల్లాలో లక్షా20 వేల మంది విద్యార్థులకు ఆర్థిక సహకారం అందుతుందని కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీతా విశ్వనాథ్ తెలిపారు. సోమవారం సామర్లకోట సిబిఎమ్ స్కూలు ఆవరణలో పెద్దాపురం నియోజకవర్గ స్థాయి జగనన్న వసతి దీవెన-విద్యాదీవెన కార్యక్రమాన్ని కాకినాడ ఎంపీ వంగా గీతావిశ్వనాథ్, సామర్లకోట పిఏసీఎస్ అధ్యక్షులు దవులూరి దొరబాబుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సామర్లకోట ఇంచార్జి ఎంపిడిఓ ఏ.రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 3648 కిలో మీటర్ల పాదయాత్ర చేసి రెండున్నర కోట్ల ప్రజలను కలుసుకుని వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలుచేస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే ఈ రోజు జగనన్న వసతి దీవెన-విద్యా దీవెన పథకాన్ని ప్రవేశపెట్టి జిల్లాలో సుమారు లక్షా20 వేల మందికి ఈ పథకాన్ని వర్తింపచేసారని చెప్పారు. ముఖ్యమంత్రి విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రతీ తల్లిదండ్రులకు వారి పిల్లల చదువు ఆర్థికంగా భారం కాకూడదని 1వ తరగతి నుండి 12 వ తరగతి వరకూ అమ్మఒడి పథకం ద్వారా సంవత్సరానికి 15 వేలు,అలాగే జగనన్న వసతి దీవెన క్రింద ఐటిఐ విద్యార్థులకు 10 వేలు,పాలిటెక్నిక్ కు 15వేలు,డిగ్రీ, పీజీ చదివే విద్యార్థులకు 20 వేలు రెండు విడతలుగా వారి తల్లుల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పథకాలు ఓట్ల కోసం ప్రవేశపెట్టిన పథకాలు కావని పార్టీలకతీతంగా పేదప్రజల సమస్యలు తీర్చే పథకాలని ఆమె పేర్కొన్నారు.చదువు వలన ధైర్యం, శక్తి, జ్ఞానం వస్తుందని ప్రతీ తల్లిదండ్రులు వారి పిల్లలను చదివించుకోవాలని తెలిపారు. అన్ని వర్గాల వారికి అవసరమైన పథకాలు అమలు చేయడం ముఖ్యమంత్రి స్వయంగా తీసుకున్న నిర్ణయమని అన్నారు.ఉగాది నాటికి పేదలందరికి ఇళ్ల చేపట్టాలను అందించే బృహత్తర కార్యక్రమం కూడా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు.వాలంటరీ వ్యవస్థ,సచివాలయ వ్యవస్థ ప్రభుత్వం కోసం కాదని పేదప్రజల కోసం ప్రవేశపెట్టిన వ్యవస్థ అని అన్నారు.వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజలకు అందే విధంగా పరిపాలన చేస్తున్నారని తెలిపారు. ప్రతీ తల్లిదండ్రులు తమ పిల్లలకు సత్ప్రవర్తన నేర్పాలని,సోషల్ మీడియాకు దూరంగా వుండేలా జాగ్రత్త వహించి వారికి మంచి భవిష్యత్తును అందించాలని కోరారు.ఈ పథకాలు అమలుచేస్తున్న ముఖ్యమంత్రికి ప్రతీ ఒక్కరూ అభినందనలు తెలియజేయవలసిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట పీఏసీఎస్ అధ్యక్షులు దవులూరి దొరబాబు మాట్లాడుతూ విద్యావ్యాప్తికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు.చాలా మందికి ఆర్థిక స్తోమత లేక తమ పిల్లలను ఇంటర్మీడియట్ వరకూ చదివించి చదువు మాన్పించేస్తున్నారని, అలాంటి వారికి ఆర్థిక సహాయం అందించి వారి పిల్లల భవితకు బంగారు బాటలు వేయాలనే తపనతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యతనిచ్చి అమ్మఒడి,జగనన్న విద్యా దీవెన,వసతి దీవెన,నాడు నేడు కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు.మా తండ్రి నన్ను విద్యావంతుణ్ణి చేయాలనే తపనతో ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ చదివించడం వలననే మంచి జీవితం పొందానని అన్నారు. అలాగే ప్రతీ తల్లిదండ్రులు తమ పిల్లల విద్యను ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముందు వందేమాతరం జాతీయ గీతం అలపించి,మహాత్మా గాంధీ, అంబేద్కర్,పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సభలో ఇంకా (ఎస్ఎసీ) రమణారెడ్డి, ఏఎస్థబ్ల్యూఓ గాయత్రి,పెద్దాపురం,సామర్లకోట మున్సిపల్ కమిషనర్లు జి.శేఖర్, ఏసుబాబు,నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ప్రసంగించారు. అనంతరం ఏఎస్థబ్ల్యూఓ గాయత్రి మాట్లాడుతూ పెద్దాపురం నియోజకవర్గంలో మొత్తం 5365 విద్యార్థులు లబ్ది పొందుతున్నారు.

వీటిలో పెద్దాపురం పట్టణంలో 906 మంది,సామర్లకోట పట్టణంలో 1134 మంది,సామర్లకోట రూరల్ లో 1822 మంది,పెద్దాపురం రూరల్ లో 1503 మంది విద్యార్థులకు కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.ఈ సొమ్ము విద్యార్థుల తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాకు జమఅవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట తహశీల్దార్ జితేంద్ర,ఎంఇఓ విజయలక్ష్మి,డిఎల్పిఓ నరసింహరావు, సామర్లకోట,పెద్దాపురం ఈవోపీఆర్డిలు సూర్యనారాయణ, హిమ మహేశ్వరి, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## డిఅండ్ఓ ట్రేడ్ లైసెన్సులు పన్నులు

# ఈనెల 29లోగా చెల్లించాలి

భీమునిపట్నం: జీవీఎంసీ భీమునిపట్నం జోనల్ ఏరియాలో గల వివిధ వ్యాపారాలు విద్యాసంస్థలు నిర్వహిస్తున్న వారు డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్సులు పన్నులు ఈ నెల 29 లోగా చెల్లించాలని జోనల్ కమిషనర్ సి హెచ్ గోవిందరావు తెలియజేశారు. పన్నులు చెల్లించిన ఎడలా మీరు చెల్లించవలసిన లైసెన్సులు ఫీజులు లో 25 శాతం అపరాధ రుసుముతో చెల్లించాలని తెలియజేశారు. మరియు ఇప్పటివరకు డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్సులు లేకుండా చాలామంది వ్యాపారాలు చేసినట్లు గుర్తించడం జరిగిందని కావున ఇప్పటివరకు ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే మీరు వ్యాపారాలు చేస్తున్న ఏరియాలో గల వార్డు సెక్రటరీ కార్యాలయం నుండి గాని భీమిలి జోనల్ కార్యాలయం నుండి కానీ ట్రేడ్ లైసెన్సులు పొందవలెను అలా పొందని యెడల మీపై జీవీఎంసీ నియమ నిబంధనలు ప్రకారం మీ వ్యాపారాలను సీజ్ చేయబడుతుందని మరియు మీరు చేస్తున్న వ్యాపారాలకు కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ నుండి పొందిన లైసెన్సులు రద్దు చేయించుటకు తగు చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ తెలిపారు.



ఫిల్మ్ స్టార్ చారిటీ క్రికెట్ అప్ పోస్టర్ ను సీతమ్మధార క్యాంపు కార్యాలయం నందు మంత్రి అవంతి శ్రీనివాసరావు ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.ఎల్.ఎ మల్ల విజయ్ ప్రసాద్, సిటీ పార్టీ ప్రెసిడెంట్ వంశీ కృష్ణ శ్రీనివాసరావు, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు పూర్వ వైభవానికి కృషి



విశాఖపట్నం:ఏపీలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెచ్చే విధంగా కష్టపడి పని చేస్తానని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జివి నారాయణరావు అన్నారు. విశాఖ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమ పథకాలు అందించడంలో పూర్తిస్థాయిలో విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలు దందాలు చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమన్నారు . స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు . తనపై నమ్మకంతో ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన ఏ ఐ సి సి అధ్యక్షురాలు సోనియాగాంధీకి క ృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షురాలు పెద్దాడ రమణి కుమారి మాట్లా డుతూ ఎన్నికల ముందు ఏపీకి ప్రత్యేక హోదా తెస్తాను అని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెచ్చేది విషయంలో పూర్తిగా విఫలం చెందారన్నారు . విశాఖలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడమే లక్ష్యంగా పని చేస్తామని పేర్కొన్నారు.

# ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరంలో ఘనంగా జగనన్న విద్యా వసతి ప్రారంభం



అన్నవరం/శంఖవరం..... తూ.గో. జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం శంఖవరం గ్రామంలో సోమవారం జగనన్న విద్యాదీవెన కార్యక్రమం మండల ప్రజా పరిషత్ అధికారి జె.రాంబాబు అధ్యక్షతన ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యులు పర్వత.పూర్ణ చంద్ర ప్రసాద్ ఘనంగా ప్రారంబించారు.నియోజకవర్గంలో శంఖవరం గ్రామంలో జగనన్న విద్యా వసతి దీవెన పథకాన్ని ప్రారంభించిన ప్రత్తిపాడు నియోజకవర్గం శాసనసభ్యులు పర్వత.పూర్ణ చంద్ర ప్రసాద్ చేతుల మీదుగా విద్యార్థులకు కార్డులను పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు, ఏలేశ్వరం, రౌతులపూడి,శంఖవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారులు జగనన్న విద్యాదీవెన మరియు అనేక కార్యక్రమాల గురించి వివరించారు.ఈ కార్యక్రమ ంలో రౌతులపూడి, ప్రత్తిపాడు, ఏలేశ్వ రం, శంఖవరం మండలాలలోని అర్హత కలిగిన విద్యార్థులు,తల్లిదండ్రులు శంఖవరం మండల ప్రజా పరిషత్ స్కూల్ నందు భారీ ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ త్వరలోనే మన ప్రభుత్వంలో జగనన్న చేపట్టిన మరొక కార్యక్రమానికి శ్రీకారం చుట్టు కు పోతున్నామని అదే సొంత ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలాలు కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తెలిపారు. ఐటీఐ విద్యార్థులకు రూ.10.000/- పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15,000/- డిగ్రీ ఆపై చదువుతున్న విద్యార్థులకు రూ.20,000/- జమ చేయడం జరిగిందని తెలిపారు.ఆనాడు స్వతంత్ర సమరయోధుడు అల్లూరి.సీతారామరాజు ఒక రోజు నిద్ర గడిపిన స్థలంలో ఈ కార్యక్రమం జరుగు తుందని అందుకు నేను చాలా గర్విస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండ లాల్లోని ప్రత్యేక అధికారులు, ప్రజాప్రతి నిధులు,విద్యాశాఖ అధికారులు మరియు వైసీపీ నాయకులు శెట్టిబత్తుల. కుమార్ రాజా, బెహరా. దొరబాబు, రామిశెట్టి. చిన్నబాబు మరియు విద్యార్థులు,తల్లిదండ్రులు, సచివాల యం సిబ్బంది,గ్రామ వాలంటరీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మంత్రి అవంతి శ్రీనివాస రావుని సీతమ్మదార క్యాంపు కార్యాలయంలో డిసిపి ( క్రైమ్) సురేష్ బాబు పుష్ప గుచ్ఛేము ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు..

# 27న మహావైకుంఠనారాయణ యాగంనిర్వహణకు యాగశాల పందిరి రాట

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఆద్వర్యంలో శ్రీ స్వామివారి దేవస్థానం నందు 11.03.2020 నుండి 19.3.2020 వరకు జరగనున్న చతుర్వేద హవనసహిత పంచాయతన పూర్వక త్రిపాద్విభూతి మహావైకుంఠనారాయణ యాగం నిర్వహించుటకు గాను యాగశాల పందిరి రాట వేయుటకు దేవస్థానం వైదిక కమిటీ వారు ది.27.02.2020 (గురువారం) ఉదయం.7.41 ని.లకు. నిర్ణయించినట్లు దేవస్థానం అధికారులు ఒక ప్రకటనలో తెలియజేసారు.

## సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి తూ.గో.జిల్లా కాకినాడ కు చెందిన ఉండ్రు.సత్యనారాయణ రాజు రూ.1,00,000/- విరాళమును దేవస్థానం సూపరింటెండెంట్ దామెర.కృష్ణారావు కు అందజేసి దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం జులై 8వ తేదీన ఉండ్రు.సత్యనారాయణ రాజు పేరున అన్నదానం జరిపించవలసినదిగా కోరారు.ఈ కార్యక్రమంలో గణపతి తదితరులు పాల్గొన్నారు.

## మహావైకుంఠనారాయణ యాగంకు రూ.1,00116/- విరాళం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో శ్రీ స్వామివారి దేవస్థానం నందు 11.03.2020 నుండి 19.3.2020 వరకు జరగనున్న చతుర్వేద హవనసహిత పంచాయతన పూర్వక త్రిపాద్విభూతి మహావైకుంఠనారాయణ యాగం నిమిత్తం హైదరాబాదు కు చెందిన అడుసుమిల్లి.శ్రీధర్ రావు,శ్రీ మతి హేమలత రూ.1,00,116/- లు విరాళమును దేవస్థానం పిఆర్వో కొండలరావు కు అందజేశారు.ఈ కార్యక్రమంలో గణపతి తదితరులు పాల్గొన్నారు.

# వై.ఎస్.ఆర్. భీమా అందజేత



భీమునిపట్నం: స్థానిక 18 వ వార్డు, రెడ్డి వీధికి చెందిన పాలిక శ్రీనివాస రావు అనారోగ్యంతో మరణించాడు ఈయనకు వై.ఎస్. ఆర్.భీమా వర్తిస్తుంది. తక్షణ సహాయం కింద ఐదు వేలు శ్రీనివాస రావు భార్య పాలిక వెంకట లక్ష్మి కు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో భీమా మిత్ర పోతిన వెంకట లక్ష్మీ, నాయుకులు గుండాసు.మధు నాయుడు, డింగి. దుర్గారెడ్డి, ప్రగడ చంటి,వాలంటీర్లు,తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్య సాధనకు విద్యే మూలం

## ఎమ్మెల్యే పర్వత ప్రసాద్

రౌతులపూడి: లక్ష్య సాధనకు విద్య మాత్రమే మూలమని ప్రత్తిపాడు ఎమ్మెల్యేపర్వత శ్రీపూర్న చంద్ర ప్రసాద్ అన్నారు. విద్యాదీవెన కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న విద్య దీవెన జగనన్న, వసతి దీవెన,కార్యక్రమం చేపట్టడం జరుగుతందన్నారు. ఈసందర్భంగా ఐటిఐ ,డిప్లమో డిగ్రీ బి.టెక్. కళాశాలలో చదువుకున్న విద్యార్థి విద్యార్థులకు స్థానిక ఎమ్మెల్యే పూర్ణ శ్రీచంద్ర ప్రసాద్ చేతులమీదుగా స్థానిక మండల కేంద్రమైన శంఖవరం జెడ్పీ స్కూల్‌లో ఏర్పాటు చేసి ఈకార్యక్రమంలో విద్యార్థులకు మరియు విద్య దీవెన కార్డులు అందజేశారు.

# ఇళ్ళుపట్టాలు ముసుగులో గ్రావిల్ దందా

**పనులు అపకపోతే జెసిబిలూ తగలుబెడతా - మాజీమంత్రి బండారు సత్యనారాయణమూర్తి**



పరవాడ:పరవాడ సర్వేనెంబర్ 1లో ఇల్లు పట్టాలు ముసిగాలో కోట్లాదిరూపాయాల గ్రావిల్ తరిలిపోయిందనీ మాజీ మంత్రి బండిరు సత్యనారాయణ మూర్తి ఘాటూగా ద్వజమెత్తారు, అయన స్దానిక విలేఖర్లు తీసుకోని గ్రావిల్ దందా జరిగే ప్రదేశాన్ని సందర్శించారు. అనంతరము అయన మాట్లడుతూ పేదలుకు ఇల్లు స్దలాలు ముసిగిలో కోట్లాదిరూపాయాలు వైసిపి నాయకులు వెనుకవేసుకున్నారనీ , గ్రావిల్ దందాపై వచ్చే సోమ్మును స్దానిక ఎన్నికల్లో ఖర్చుపెడతారనీ విమర్శించారు. ఈ అక్రమ గ్రావెల్ దందాపై అదికార్లుకు బండారు చరవాణిలో పిర్యాదుచేసారు. ఈపిర్యాదును అదికారులు సరిగ్గాపట్టించుకోకపోవడము పై బండారు ద్వజమెత్తారు.

పేదలుకు ఇల్లు స్దలాలు ఇస్తారంటే తమకు ఎలాంటి ఉద్దేశం లేదనీ ,కానీ ఇల్లుస్దలాలు ముసిగిలో గ్రావేల్ దందాచేస్తే తమ ప్రతిఘటిస్తామనీ తెలిపారు. సంబందిత అదికారులు స్పందించి కేసులును నమోదు చేయాలనీ డిమాండ్ చేసారు. వైసిపి నాయకులు గ్రావెల్ దందాకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కోమ్ముకాస్తున్నారనీ విమర్శించారు. గనులుశాఖ, రెవిన్యూశాఖ కేసులునమోదు చేయకపోతే జెసిబి,టిప్పర్లును తగలుబెడతాను అని బండారు అన్నారు. గ్రావిల్ దోపిడికి అదికారులు అడ్డుకట్టవేయకపోతే మీము కూడా జెసిబి యంత్రాలును తీసుకువచ్చి గ్రావెల్‌ను తరిలిస్తామనీ తెలిపారు. ఇప్పటికైనా అదికారులు స్పందించి అక్రమగ్రావెల్ దోపిడికి అడ్డుకట్ట వేయాలనీ కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిపిలు పైలజగన్నాదరావు,మాసవరపు అప్పలనాయుడు, మాదంశెట్టినీలబాబు, బండారు అప్పలనాయుడు, గొర్లీ కనకారావు,కన్నూరువెంకట రమణ, వియ్యపుచిన్నా, రధాల సన్యాశిరావు, రౌతు శ్రీనువాసురావు, బొండా సన్నిదేముడు, పైలరామచంద్రరావు,యలమర్తి బుజ్జి,రాయవరపు దేముడు, అట్టాసన్యాశిఅప్పారావు తథితర్లు పోల్గోన్నారు.

# సచివాలయ ఏఎన్‌ఎం-3లకు బయోమెట్రిక్ నుండి మినహాయింపు ఇవ్వాలి



విశాఖపట్నం: గ్రామ/వార్డు సచివాలయం ఏఎన్ఎం గ్రేడ్-3లో జిల్లాలో ఉన్న సుమారు 1139 మంది నియమించి వీరి రూల్స్ ప్రకారం జి.వో నెం: 113 ప్రకారం వైద్య ఆరోగ్యశాఖలో డిప్యుటేషన్‌గా పనిచేస్తూ ఆరోగ్యశాఖలో గల అన్ని ప్రోగ్రామ్‌లు సమర్ధవంతంగా నిర్వహించడం జరుగుతున్నది. వీరి వర్క్‌పై నెలకొకసారి డ్యూటీ సర్టిఫికెట్ తత్సంబంధిత సచివాలయ అధికారులకు జతపర్చమని నిర్దిష్టమైన ఆదేశాలు ఉన్నాయి. దీనిని కాదని నేడు ఎంపిఇఒల పరిధిలో సచివాలయంలోనే పనిచేయాలనే ఒత్తిడి ఏఎన్ఎంలపై పెడుతున్నారు. దీని వల్ల క్షేత్రస్థాయిలో వైద్యాన్ని అందాల్సిన ఏఎన్ఎంలకు తీవ్ర అంతరాయంతో పాటు పని కూడా సవ్యంగా సాగే పరిస్థితి లేదు. అలాగే రోజు సచివాలయంలో బయోమెట్రిక్ వేయాలని చెప్పడం కూడా అచరణ సాధ్యం. రోజు ఉదయం 8 గం॥లకే గ్రామాలకు వెళ్లాల్సిన ఏఎన్ఎంలు 10 గంటల వరకు బయోమెట్రిక్ కోసం వేచి ఉండడం, అనంతరం పిహెచ్‌సిల వెళ్ళి వేక్షినేషన్ , ఇతర సామగ్రిని తెచ్చుకుని గ్రామాలలోకి వెళ్లడడం అనేది ఆచరణ సాధ్యం. శాఖల మధ్య సమన్వయం లేకుండా ఏఎన్ఎంలతో అధికారులు తీవ్ర ఒత్తిడితో పనిచేయిస్తున్నారు. సంబంధిత శాఖల అధికారులు వెంటనే సమన్వయం చేసుకుని ఏఎన్ఎంల పనిని నిర్ణయించాలని, పనిచేయడానికి సిద్ధంగా ఉన్న ఏఎన్ఎంల శ్రమను సద్వినియోగం అయ్యే విధంగా చూడాలని కోరుతున్నాం. అలాగే గతంలో క్షేత్ర స్థాయిలో పనిచేసే ఏఎన్ఎంలకు బయోమెట్రిక్‌ను తొలగించిన విధంగానే నేడు కూడా ఈ విధానం నుండి మినహాయించాలని కోరుతున్నాం. ఇప్పటికే అనేక మండలాల్లో జీతాలు రాక అనేక ఇబ్బందులు గురౌతున్నారని వెంటనే జీతాలు విడుదల చేయాలని కోరుతున్నాం. ఈ విషయమై ఈ రోజు స్పందన వద్ద ఆందోళన చేయడంతో పాటు జిల్లా కలెక్టర్‌కు మోమోరాండం ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సిహెచ్ సత్యన్నారాయణ, జి.ఎస్.రాజేశ్వరరావు, సిఐటియు నాయకులు వివి శ్రీనివాసరావు, ఏఎన్ఎం నాయకులు దేవకీ, రామలక్ష్మి తదితరలు పాల్గొన్నారు.

# సిఎం జగన్‌ను విమర్శించేస్ధాయి బండారుకు లేదు

## వైసిపిసిఇసి సభ్యులు పైల శ్రీనువాస్




పరవాడ:ముఖ్యమంత్రి జగన్ మెహన్ రెడ్డిని విమర్శించేస్ధాయి బండారు సత్యనారాయణ మూర్తికి లేదుఅని వైసిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైలశ్రీనువాసురావు అన్నారు. సోమవారము స్దానిక వైసిపి కార్యలయంలో ఏర్పాటు చేయబడిన విలేఖర్లు సమావేశంలో అయన మాట్లడుతూ సర్వేనెంబ1లో పేదప్రజలుకు ఇల్లు పట్టాలు పంపిణీలో బాగంగా స్దలాలు చదునుచేస్తుంటే గ్రావిల్ అక్రమంగా తరిలిపోతుందనీ వైసిపి నాయకులుపై మాజీ మంత్రి బండారుసత్యనారాయణమూర్తిచేసే అరోపనలో వాస్తవంలేదుఅని వైసిపిసిఇసి సభ్యులుపైలశ్రీనువాస్ అన్నారు.మాజీమంత్రి బండారు అసత్యఅరోపనలు మానుకోవాలనీ శ్రీనువాస్ హితవుపలికారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మెహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రతి పేదవాడుకి సొంతఇల్లు ఉండాలనే ఉద్దేశ్యంతో చేపడతున్న పథకాలును చూసి ఒర్వలేక మాజీ మంత్రి బండారుసత్యనారాయణమూర్తి అసత్యఅరోపనలు చేస్తున్నారనీ అన్నారు. ఇల్లు పట్టాలు కోసమనీ స్దలాలును చదునుచేస్తుంటే అప్రదేశానికి మాజీ మంత్రిబండారువెళ్ళి డంపర్ లును కాల్చేస్తామనీ ఒకఉగ్రవాదిలా,ఒకటెర్రిస్టులా, ఒకఉన్మాదిలా ప్రవర్తించడము మంచిది కాదుఅని పైలశ్రీనువాసురావు అన్నారు.నిజానికి టిడిపి హయంలోనే బొగ్గు,ఇసుక,మట్టి అక్రమాలు జరిగాయనీ అయనఘాటూగా విమర్శించారు. ఈకార్యక్రమంలోవైసిపి జిల్లా ప్రదానకార్యదర్శి చుక్కరామునాయుడు,మండలపార్టిప్రెసిడెంట్ సిరపురపుఅప్పలనాయుడు, ఎఫ్ సిఐ మెంబర్ పైలసన్యాశిరాజు, వెన్నలసన్యాశిరావు, బొద్దపు చిన్నారావు,గోర్లిగోపి తథితర్లు పోల్గోన్నారు.



భీమునిపట్నం: భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ కొత్త పాలక వర్గం మంగళవారం ప్రమాణస్వీకారం చేయనున్నది అక్కడ జరిగే ఏర్పాటులను వై కా పా నియోజకవర్గ ఇంచార్జ్ ముత్తంశెట్టి మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్, వైసిపి నాయుకులు ఎస్.రఘునాదరెడ్డి , ఇతర నాయుకులు సోమవారం పరిశీలించారు. ఇందులో మార్కెట్ కమిటీ కార్యదర్శి రామకృష్ణ సిబ్బంధి పాల్గొన్నారు.

## భారత్‌లో ట్రంప్ చిత్రాలు









# ఏయూ ప్రతిష్ఠకు ప్రాణాంతకంగా మారిన 'కెమికల్' విభాగం




- కెమికల్ వ్యర్థాలతో దుర్గంధభరితంగా ఇంజనీరింగ్ గ్రౌండ్, పరిసర ప్రాంతాలు
- విద్యార్థులకు, పాదచారులకు వ్యాపిస్తున్న ప్రాణాంతక వ్యాధులు
- సల్ఫ్యూరిక్ యాసిడ్ వ్యర్థాల గాలి సోకి శ్వాసకోస వ్యాధులు
- ఈ వర్థాల రేడియేషన్ వలన చెట్లు మొలవక నిర్వీర్యమౌతున్న పచ్చదనం
- అంతర్జాతీయ బ్రాండింగ్‌లో నెం.1 స్థానంగా నిలబెట్టాలన్న పూర్వవిద్యార్థుల కలలు కల్లలేనా!?
- నగరానికి దూరంగా కెమికల్ విభాగాలను తరలించాలని పలువురి సూచనలు
- ఫిర్యాదులు చేస్తున్న విద్యార్థులు, కీడాకారులు, పాదచారులు
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న కెమికల్ విభాగం అధికారులు

*భారతదేశంలోనే అత్యున్నత విశ్వవిద్యాలయాలలో ఆంధ్రా యూనివర్శిటీ ప్రధానమైనది. దశాబ్దాల చరిత్ర కలిగి, జాతీయ - అంతర్జాతీయ స్థాయిలో వివిధ రంగాలలో ప్రముఖలను తీర్చిదిద్దిన ఘన చరిత్ర కలిగినది ఆంధ్రా యూనివర్శిటీ. దేశ స్థాయిలోనే ఏయూకు ప్రముఖ స్థానం ఉన్న విషయం జగద్వితమే. ఉన్నత విద్యతో పాటు విద్యార్థులకు నైతిక విలువలు అలవరచడమే ప్రధాన లక్ష్యంగా ఏయూ అధికారుల కృషి ప్రశంసనీయమైనది. ఇటువంటి మహెూన్నత విశ్వవిద్యాలయంలో కొన్ని విభాగల, శాఖల అధిపతుల నిర్లక్ష్యానికి గురై ఏయూలో కీర్తి ప్రతిష్ఠలు దెబ్బతింటున్నాయనడంలో అతిశయోక్తి లేదు. ఇందుకు ఉదాహరణ ఏయూ కోర్సులలో ప్రఖ్యాతిగాంచిన కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ఒక మాయని మచ్చగా తయారైంది. కెమికల్ విభాగంలో ప్రాక్టికల్స్ నిర్వహించిన అనంతరం వ్యర్థాలను ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండా ఆరుబయట విసర్జించడంతో విద్యార్థులు పలు ప్రాణాంతక వ్యాధులపడుతూ సతమతమవుతున్నారు. ఈ విషయమై ఎవరు ఎన్ని ఫిర్యాదులు చేసినా, విద్యార్థులు ఎన్ని ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుండడం అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారిందనడం అతిశయోక్తి కాదు.*



దుర్గంధాన్ని భరించలేక విద్యార్థులు రాకపోవడంతో ఖాళీగా దర్శనమిస్తున్న సిమెంటు బెంచీలు

ఆంధ్రా యూనివర్శిటీ / విశాఖ సిటీ : ఆంధ్రా యూనివర్శిటీ పేరు వినగానే ప్రశాంత వాతావరణం మొదటగా గుర్తుకు వస్తుంది. యూనివర్శిటీ ఆవరణ మొత్తం పురాతన వృక్షాలతో ఎటుచూసినా పచ్చని మొక్కలు, వివిధ రకాల పూలతోటలు (గార్డెన్స్)తో అలరారుతుంటుంది. ముఖ్యంగా కెమికల్ విభాగం పరిసర ప్రాంతాలలోని పచ్చదనం కనిపించక మోడువారుతోంది. దీనంతటికీ కారణం ఈ ప్రాంతాలలో ఆరుబయట విసర్జించే వ్యర్థ రసాయనాలతో మట్టి కాలుష్యమై ఏ విధమైన మొక్కలు పెరగనీయకుండా చేస్తోంది. కొన్ని సందర్భాలలో పచ్చని చెట్లు సైతం ఎండిపోవడం ఒకింత ఆశ్చర్యానికి గురిచేస్తోంది. చెట్ల ఆకులు వ్యాధి సోకినట్లు ముడతలు వారడం, చిన్న చిన్న కన్నాలుగా ఏర్పడి పచ్చదానికి చేటుకలిగిస్తున్నాయి. హరితవనాలను పెంచి ఎన్నో రికార్డులు సాధించిన ఆంధ్రా విశ్వవిద్యాలయం కెమికల్ విభాగం నుంచి తగు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో పచ్చదనం మోడువారిపోయి కొన్ని ప్రాంతాలు కళావిహీనంగా తయారౌతున్నాయి.

విద్యార్థులు ప్రాక్టికల్స్ అనంతరం వాడి వదిలివేసిన వ్యర్థాలు, కొన్ని వాడని, కాలం చెల్లిన రసాయ సీసాలు విభాగం గోడల పక్కన పడవేస్తుండడంతో ఆ ప్రాంతమంతా దుర్గంధ భరితంగా మారుతోంది. ఏయూ గ్రౌండ్‌లో ఆటలాడుకునేందుకు వస్తున్న పలు చిన్నారులు, క్రీడాకారులు ఈ వాసన భరించలేక తీవ్ర ఇబ్బందులకు గురౌతూ పలు వ్యాధుల బారిన పడుతున్నారు. సూర్యోదయానికి ముందుగా వ్యాహ్యాళికి వస్తున్న పాదచారులు, వయోవృద్ధులు సైతం ఈ దుర్గంధానికి గురై అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రౌండ్‌లో కొందరు పాదచారులు విశ్రాంతి తీసుకునేందుకు పక్కనే ఉన్న సిమెంట్ బెంచీలపై కూర్చొని సేదతీరుదామంటే ఆ కంపు భరించలేక ఆ చుట్టుపక్కలకు వెళ్లడమే మానివేస్తున్నారు. ఈ రసాయన వ్యర్థాల చెడు వాసనలు సూర్యోదయానికి ముందు మంచుద్వారా కప్పబడి ఊపిరి తీసుకోలేనంత దుర్గంధాన్ని వెలువరిస్తున్నాయి. సూర్యోదయం తరువాత కొద్దికొద్దిగా మంచుతెరలు వీడడంతో దుర్గంధ తీవ్రత తగ్గుముఖం పడుతోంది. మరల సాయంకాలం సూర్యాస్తమయం తరువాత దుర్గంధ తీవ్రత ఎక్కువై విద్యార్థులను సతమతకు గురిచేస్తున్నాయి. అయితే, ఉదయం, సాయంత్రం సమయంలోనే విద్యార్థులు, పాదచారులు, స్థానిక అధికారులు, నగరానికి చెందిన పలువురు ప్రముఖులు, అనేక శాఖల అధకారులు, వయోవృద్దులు.. ముఖ్యంగా మహిళలు, చిన్నారులు ఆరోగ్య సూత్రాలలో భాగమైన నడకను (వాకింగ్) ఈ ప్రాంతానికి ఎక్కువగా ఉపయోగిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ ప్రాంగణం చుట్టూ విషవాయువులు వెదజల్లుతుండడంతో నరకప్రాయంగా మారుతోంది. ఏయూకు చెందిన సీనియర్ ప్రొఫెసర్ (పొలిటికల్ సైన్స్), ఎయూ హాస్టల్స్ ఆర్ట్స్ కాలేజీ వార్డెన్ ప్రొ. ప్రేమానందంతో పాటు పలువురు ఎన్నిసార్లు, ఎంతమంది అధికారుల దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లినా పట్టించుకునే నాధుడు లేకపోవడంతో చేసేది లేక నిట్టూరుస్తున్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం, చదువుల తల్లి ఒడిలో విద్యలో ఉత్తీర్ణులౌతూ అత్యున్నత స్థానానికి చేరుతున్న కొందరు విద్యార్థులు మాత్రం దేశంలోనే ఉన్నత స్థానాన్ని పొందిన ఆంధ్రా విశ్వవిద్యా లయానికి మంచి పేరు తీసుకు రావాలని కలలు గంటున్నారు. వారు చదువుకుంటున్న విభాగాలలో కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ఒకటి. అందులో ప్రాక్టికల్స్ నిర్వహించిన అనంతరం పాడేసిన వ్యర్దాల వలన చెడు జరుగుతోందని తెలుసుకున్నా విద్యార్థులు ఏమి చేయాలో పాలుపోక ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళుతున్నారు. ఇది మా పరిదిలోకి రాదు.. వేరే విభాగానికి చెప్పాలి.. ఈ వ్యర్థాలు ప్రాణాంతకం కాదు అని



సమర్థించుకుంటూ అధికారులు చెప్పి తప్పించుకోవడం వారిని కొంత నిరాశక్తతకు గురిచేస్తోంది. ఆంధ్రా యూనివర్సిటీని అంతర్జాతీయ బ్రాండింగ్‌లో నెం. 1 స్దానంలో నిలిపేందుకు ప్రయత్నిస్తున్న విద్యార్థుల కలలు కల్లలౌతున్నాయి.

ఏయూ గ్రౌండ్‌లో విసర్జిస్తున్న రసాయ వ్యర్థాలతో ఆ ప్రాంతమంతా దుర్గంధ భరితంగా మారుతున్న విషయం విదితమే. వ్యాహ్యాళికి వస్తున్న పాదచారులు, ప్రశాంతంగా ఉన్న ఆ ప్రాంతంలో యోగా, ధ్యానం చేసుకునేందుకు వస్తున్న 'పెద్ద'వారు సైతం అక్కడ నుండి వెళ్లిపోవడం విచారకరం. ఏయూ విభాగం అధికారులు తాము నిర్వహిస్తున్న కెమికల్ ఇంజనీరింగ్ విభాగాన్ని నగరానికి దూరంగాగల ప్రాంతానికి తరలించాలని పలువురు చాలాకాలంగా సూచిస్తున్న విషయం అధికారులకు తెలిసిందే. ఇదేమీ తమకు పట్టనట్టు పరస్పరం వాదించుకుంటూ ఇది తమ పని కాదని నిమ్మకు నీరెత్తినట్టు ఊరుకుంటున్నారు. దీంతో ఈ సమస్యకు తగు పరిష్కారం దొరకకపోవడం 'తలలు' పట్టకుంటున్నారు.



బహిరంగంగా పడవేసిన అత్యంత ప్రమాదకరమైన సల్ఫ్యూరిక్ యాసిడ్ సీసాలు, ప్యాకెట్లు తదితరాలు

ఆంధ్ర విశ్వవిద్యాలయ విభాగం నిర్వహిస్తున్న కెమికల్ విభాగం వలన నగరవాసులకు ఇన్ని రకాలుగా ఇబ్బందులు కలుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది.



కెమికల్ ల్యాబ్‌లో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండా బహిరంగంగానే వదిలివేసిన పరికరాలు



ఏయూ ఇంజనీరింగ్ గ్రౌండ్ ఆవరణలో వాడి పడవేసిన రసాయన వ్యర్థాల సీసాలు తదితరాలు




*కెమికల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌కు ఆనుకుని ఉన్న ఏయూ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ పై అంతస్తులో నెలకొల్పిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ (భారతీయ పెట్రోలియం మరియు శక్తి సంస్థ) కళాశాలను స్థాపించారు. ఈ కళాశాలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విద్యనభ్యసిస్తున్నారు. ఈ కళాశాలకు చెందిన విద్యార్థులు కూడా రసాయనాల వ్యర్థాల వలన తీవ్ర ఇబ్బందులుపడుతూ పలు దీర్ఘకాలిక వ్యాధులకు గురౌతున్నామంటూ వాపోతున్నారు. విదేశాలలో కెమికల్ విభాగానికి ప్రత్యేక చర్యలు చేపడుతూ నగరాలకు దూరంగా ఈ శాఖలను నిర్వహిస్తుంటారు. అందువలన మిగిలిన విభాగాల విద్యార్థులకు ఎటువంటి రసాయనిక ఇబ్బందులు కలగకుండా ఉంటాయని వారంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రసాయన వ్యర్థాలను స్టోర్ చేసి నగరానికి దూరంగా డీకంపోజ్ చేయాలని పలువురు విద్యార్థులు సూచిస్తున్నారు.*

*రసాయ వ్యర్థాల బహిరంగ విసర్జనపై కెమికల్ విభాగం హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ప్రొ. పి. కింగ్‌ను వివరణ కోరగా విభాగంలోని రసాయనాల ల్యాబ్‌లో ప్రాణాంతక రసాయనాలు వినియోగించడం లేదని, పూర్తి వివరాల కొరకు డిపార్ట్‌మెంట్ ఇన్‌ఛార్జి డగ్లస్‌ను సంప్రదించాలని హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ప్రొ. పి. కింగ్ తెలియజేశారు.*



కెమికల్ విభాగానికి ఆనుకుని ఉన్న ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో నిత్యం క్రికెట్, తదితర క్రీడలు ఆడుతున్న విద్యార్థులు


Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com